


మానేరు

# జనత ®

తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

24.8.2026 సోమవారం Monday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 118 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar




# అంతరిక్షంలో అద్భుతాలు చేద్దాం!

ప్రపంచ ప్రతిభను అయస్కాంతంలా ఆకర్షిద్దాం

అందుకు తగిన వాతావరణం సృష్టిద్దాం

అంతరిక్ష రంగంలో గట్టి పోటీ ఇద్దాం

రిస్క్ తీసుకునే వారికి భరోసా ఇస్తాం

స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులకు ప్రధాని మోడీ పిలుపు

4

ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత అంతరిక్ష స్టార్టప్లను ప్రశంసించారు. కొత్త రంగంలోకి ప్రవేశించి ధైర్యం చూపినందుకు వారిని అభినందిస్తూ, ప్రపంచవ్యాప్త ప్రతిభను భారత అంతరిక్ష రంగం వైపు ఆకర్షించేలా ఒక ప్రత్యేక వాతావరణం సృష్టించాలని పిలుపునిచ్చారు.ఆదివారం సోషల్ మీడియాలో భారత అంతరిక్ష స్టార్టప్ల సీఈఓలు, వ్యవస్థాపకు లతో తాను జరిపిన సమావేశం వీడియోను పంచుకున్న ప్రధానమంత్రి మోడీ, వారి శక్తి, ఆశయాలకు తాను ఎప్పటిలాగే ఆకర్షితుడిని అయ్యానని పేర్కొన్నారు.

## 2035 నాటికి అంతరిక్ష కేంద్రం రెడీ

ఈ ఏడాది ఎనిమిది మిషన్ల లక్ష్యం

నాలుగు నెలల్లో మానవ రహిత మిషన్

ఇస్రో చైర్మన్ డా.వి.నారాయణన్ వెల్లడి



4

## రాజకీయ కోణంలోనే

# అనుమతి నిరాకరణ

### కేంద్రం అనుమతించకపోవడంతో బోస్టన్ వెళ్లలేకపోయా




లండన్లో అన్ని సమావేశాలు సక్సెస్

నాకు అండగా నిలిచిన ఖర్గే.

రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు

హైదరాబాద్లో అన్ని విషయాలు వెల్లడిస్తా...

ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి

**జనతా న్యూస్, హైదరాబాద్ :** రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్య టనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి అన్నారు. అనుమతి నిరాకరణ నేపథ్యంలో అమెరికాలోని బోస్టన్కు వెళ్లలే'పోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్లో రేవంత్ పోస్ట్ పెట్టారు. 'రాజకీయ కారణాల రీత్యా నా అమెరికా పర్యటనకు విదేశీ వ్యవహారాలశాఖ అనుమతి నిరాకరించింది. ఈ నేపథ్యంలో అమెరికాలోని

మిగతా 2 లో

## ప్రపంచానికి తెలంగాణ రైజింగ్ లక్ష్యాలు

విస్తృతంగా ప్రచారం చేయండి

లండన్లో తెలుగు ప్రవాసులకి

సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

.. వివరాలు 2లో

# వెయ్యి రోజుల కాంగ్రెస్ దగాపై సమరభేరి



03

సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ ఆందోళనలు

రాష్ట్రవ్యాప్తంగా వారంపాటు వినూత్న నిరసనలు

ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు,

6 గ్యారెంటీల మోసాన్ని ఎండగట్టేందుకు సిద్ధం

కాంగ్రెస్ సర్కార్ బాకీకార్డులతో ఇంటింటికీ వెళ్లాలి

కాంగ్రెస్ పార్టీ మోసాలను ఊరూరా వివరించాలి

రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

యువతను ఆకర్షించే కార్యక్రమాలు చేపట్టాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి మోగించనున్నది. సబ్బండవర్గాలను దగా చేస్తున్న సర్కార్ను ఎండగట్టేందుకు సిద్ధమైంది. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి.. వంద రోజుల్లో ఆరుగ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి.. 13 డిక్లరేషన్ల పేరిట 420 హామీలు అమలు చేస్తామని ఊదరగొట్టి.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పెద్దఎత్తున కార్యాచరణ సిద్ధం చేసింది బీఆర్ఎస్.

## జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా గడల శ్రీనివాస్

ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటన

ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లోనూ పోటీ

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ప్రకటన

.. వివరాలు 2లో

## సీపీఎస్ రద్దు చేస్తే మళ్లీ గెలిపిస్తాం

లేదంటే రేవంత్ సర్కారు అంతానికి ఇదే ఆరంభం

టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల గర్జన

.. వివరాలు 2లో

# ఖర్గేతో సురేఖ భేటీ




బెంగళూరుకు వెళ్లి కలిసిన మంత్రి

15 నిమిషాలపాటు సమావేశం

కాంగ్రెస్ ని , గాంధీ కుటుంబాన్ని విమర్శించలేదని చీఫ్ కు వివరణ

పార్టీకి, సీఎంకు వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్న ఖర్గే

క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇవ్వాలని సూచన

రెండుసార్లు ఇచ్చానన్న మంత్రి

03

## రేవంత్ సర్కారు ఐదేళ్లు ఉండేలా లేదు

అంతర్గత కుమ్ములాటలు, అవినీతి వల్ల కూలిపోయేలా ఉంది

22ఏ పేరిట రియల్ ఎస్టేట్ దోపిడీకి తెగబడ్డారు

అర్బన్ నక్సల్స్, అల్ట్రా లెఫ్ట్ భావజాలం నుంచి పుట్టిందే జెన్ జీ

రీయింబర్స్మెంట్ బకాయిల కోసం నేటి నుంచి దీక్ష చేపడతాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



03

అంతర్గత కుమ్ములాటలు, అవినీతి వల్ల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే స్థితికి చేరుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడం అనుమానాస్పదమేనని తెలి పారు.



# ఆటో కార్మికుల సమ్మె విరమణ

## మంత్రి పొన్నంతో జేఏసీ చర్చలు సఫలం

## చార్జీల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్

## సెప్టెంబర్ 1న సంక్షేమ బోర్డుపై కీలక భేటీ

**హైదరాబాద్ :** రాష్ట్రంలో కొన్ని రోజులుగా ఉత్కంఠ రేపుతున్న ఆటో కార్మికుల సమ్మె నివాదం సుఖాంతమైంది. ఆటో కార్మికసంఘాల జేఏసీ ప్రతి నిధులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణాశాఖ అధికారులు ఆది వారం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికులు లేవనెత్తిన ప్రధాన డిమాం డ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో, తమ సమ్మెను విరమిస్తున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించాయి. ప్రభుత్వ విజ్ఞప్తిని మన్నించి సమ్మె విరమిం చినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మిక నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఆటో డ్రైవర్ల శ్రేయస్సు కోరే ప్రభుత్వమిదని స్పష్టం చేశారు. 2012 నుంచి ఆటో చార్జీలు పెంచలేదన్న కార్మికుల ఆవేదనపై మంత్రి సానుకూలంగా స్పందించారు. చార్జీల పెంపునకు సూత్రప్రాయంగా అంగీకరించిన ప్రభుత్వం. ఎంత మేర పెంచాలనే దానిపై త్వరితగతిన నివేదిక రూపొందించి అధికారికంగా జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఆటో కార్మికుల చిరకాల స్వప్నమైన సంక్షేమ బోర్డు ఏర్పాటుకు సంబంధించిన పూర్తి విధివిధానాలను ఖరారు చేసేందుకు సెప్టెంబర్ 1వ తేదీన కార్మిక శాఖ, రవాణా శాఖ అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిసి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఓలా, ఉబెర్ వంటి ప్రైవేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వమే ఐటీ శాఖ ద్వారా సొంతంగా ఒక మొబైల్ యాప్ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. అలాగే, నిబం ధనలకు విరుద్ధంగా సాగుతున్న బైక్ టాక్సీలపై ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుం టుందని, కేవలం ఎల్లో ప్లేట్ ఉన్న ద్విచక్ర వాహనాలకే ప్రయాణికులను తరలించే అనుమతి ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చ రించారు. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు పాత డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చుకోవాలనుకునే కార్మికులకు ప్రభుత్వం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం అందించనుంది. ఆర్టీసీ ద్వారా ఈవి ఆటోలు నడుపుతారనే ప్రచా రంలో వాస్తవం లేదని మంత్రి కొట్టిపారేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12 వేల ఆర్థికసాయం అందించే అంశంపై మంత్రి క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్కలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ చర్చల్లో రవా ణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఆడిషనల్ కమిషనర్ రమేష్, జేటీసీలు చంద్రశేఖర్ గౌడ్, శివలింగయ్య, వెంకటరమణ పాల్గొన్నారు

# నేడు , రేపు భారీ వర్షాలు

## పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



**హైదరాబాద్, ఆగస్టు 23 :** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో తెలంగాణలో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమ వారం ఉత్తర తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్ద పల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగా రెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడతాయని తెలిపింది. ఈ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, చాలా రోజుల తర్వాత రాష్ట్ర మంతటా ఆదివారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడింది. ముసురు వానలతో వరితో పాటు ఆరుతడి పంటలకు ప్రయోజనం చేకూరనుంది. హైదరాబాద్ లో శనివారం అర్ధరాత్రి, ఆదివారం కురి సిన వర్షంతో ప్రధాన రహదారులు జలమయమ య్యాయి. మల్కాజిగిరి వినాయకనగర్ 5.1 సెం.మీ వర్షం కురిసింది.

# శ్రీశైలంలోకి కొనసాగుతున్న ప్రవాహం

## ప్రస్తుత నిల్వ 168.267 టీఎంసీలు

## కాలువలు, ఎత్తిపోతలు, విద్యుదుత్పాదనకు 48,765 క్యూసెక్కుల వినియోగం

**శ్రీశైలం, ఆగస్టు 23 :** శ్రీశైలం జలాశయంలోకి వరద ప్రవాహం స్వల్పంగా కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి ఆదివారం ఉదయం 54,865 క్యూసెక్కులు విడుదల కాగా.. సాయంత్రానికి శ్రీశైలం డ్యాంకు 25,260 క్యూసెక్కులు చేరినట్లు జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు గరిష్ఠ సామర్థ్యం 215.810 టీఎంసీలకు గాను ప్రస్తుతం 168.267 టీఎంసీలున్నాయి. కాలువలు, ఎత్తిపోతలకు, విద్యుదుత్పాదనకు 48,765 క్యూసెక్కులు వినియోగించారు. కుడిగట్టు కేంద్రంలో ఏపీ విద్యుదుత్పత్తి నిలిపివేయగా.. ఎడమగట్టున తెలంగాణ విద్యుదుత్పత్తికి ద్వారా 7,063 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసింది. నాగార్జునసాగర్ డ్యాంకు ఎగువ నుంచి 29,250 క్యూసెక్కులు వస్తుండగా.. ఎస్ఎల్బీసీ ద్వారా 1500 క్యూసెక్కులను వదులుతున్నారు. డ్యాంలో 312.050 టీఎంసీలకు గాను 176.059 టీఎంసీలున్నాయి. దిగువన పులిచింతల ప్రాజెక్టుకు ఎలాంటి ప్రవాహం లేదు. లీకుల ద్వారా 400 క్యూసెక్కులు విడుదలవుతున్నాయి. ఎగువన కర్ణాటకలోని ఆలమట్టి డ్యాం 97 శాతం నిండింది. 123.081 టీఎంసీలకు గాను ప్రస్తుతం 120.640 టీఎంసీలున్నాయి. డ్యాంలోకి 30,026 క్యూసెక్కులు వస్తుండగా.. దిగువకు 24,158 క్యూసెక్కులు వదులుతున్నారు. నారాయణపూర్ డ్యాం గరిష్ఠ సామర్థ్యం 33.313 టీఎంసీలకు గాను 33.173 టీఎంసీలున్నాయి. ప్రాజెక్టులోకి 26,184 క్యూసెక్కులు వస్తుండగా.. 22,363 క్యూసెక్కులు కిందకు వదులుతున్నారు. తుంగభద్ర డ్యాం గరిష్ఠ సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా.. 94.819 టీఎంసీల నిల్వలున్నాయి. ప్రాజెక్టులోకి స్వల్పంగా 8,680 క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉండగా.. 8478 క్యూసెక్కులు వదులుతున్నారు.

# రాజకీయ కోణంలోనే అనుమతి నిరాకరణ




మొదటి పేజీ తరువాయి

బోస్టన్కు వెళ్లలేకపోతున్నా. విదేశీ పర్యటన అంశంలో నాకు మద్దతుగా నిలిచిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు. లండన్ పర్యటనను విజయవంతంగా ముగిం చుకు న్నాను. హైదరాబాద్కు వస్తున్నా. అక్కడికి వచ్చాక మిగిలిన అంశాలపై మాట్లాడతా. గత మూడు రోజులుగా పా ర్టీ, నేతలు, ప్రజల నుంచి లభించిన అద్భుతమైన మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను' అని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయంలో తనకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీకి, పార్టీ నాయకులందరికీ, దేశవ్యాప్తంగా తనకు మద్దతు తెలిపిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలని పేర్కొన్నారు. గత మూడు రోజులుగా తనకు లభించిన అపూర్వమైన మద్దతు, ఆదరణకు ఎప్పటికీ కృతజ్ఞుడిని అని చెప్పారు.

### గుజరాత్కు ఒక న్యాయం...

### తెలంగాణకు ఒక న్యాయమా...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లేందుకు అనుమతి నిరాకరిస్తూ తీసుకున్న నిర్ణయంపై తాము తీవ్రంగా నిరాశ చెందామని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్–ఐఓసీ యూఎస్ఏ విభాగం తెలిపింది. ప్రస్తుతం లండన్లో ఉన్న ముఖ్యమంత్రి, ఆదివారం యూకే పర్యటనను ముగిం చుకుని అమెరికాకు వెళ్లాల్సి ఉండగా కేంద్రం అనుమతి నిరాకరణతో ఆదివారం హైదరాబాద్కు పయనమయ్యారనీ, ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఐఓసీ ఆరోపించింది. గతంలో గుజరాత్ ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతిచ్చిందని, తెలంగాణ సీఎం పట్ల వివక్ష చూపడం తగదని పేర్కొంది. ఇది ముమ్మాటికీ రాజకీ య కక్షసాధింపేనని విమర్శించింది. అభివృద్ధి, విద్య, అవిష్కరణలకు సంబంధించిన అంశాలను రాజకీయ కోణంలో చూడటం తగదని పేర్కొంది. కేంద్రం నిర్ణయం వల్ల తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులు, విద్యాపరమైన భాగస్వామ్యాలకు ఆటంకం కలుగుతుందని ఆందోళన వ్యక్తంచేసింది. ముఖ్యమంత్రి పర్యటన రద్దయినప్పటికీ అధికారుల బృందం. యధావిధిగా జరగనుందనీ, రాజకీయ అనుమతి నిరాకరిం చినా... తెలంగాణ ఆకాంక్షలను ఎవరూ కాదనలేరని పేర్కొం ది. తెలంగాణ రైజింగ్ వెనుక ఉన్న ఊపు కొనసాగుతుందని ప్రస్తావించింది. సీఎం రేవంత్ రెడ్డి తన పర్యటనలో హార్వర్డ్, ఎంఐటీ, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, వర్జీనియా టెక్ వంటి ప్రతిష్టాత్మ క విద్యాసంస్థల ప్రతినిధులతో భేటీ కావాల్సి వుం వుందని పేర్కొ ంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, విద్యాపరమైన అవకాశాలను పెంపొందించడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ మని పేర్కొంది. ముఖ్యమంత్రి హోదాకు, పర్యటన లక్ష్యానికి తగిన స్థాయిలో కార్యక్రమాలు లేవంటూ కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించడాన్ని తప్పుపట్టారు.

# ప్రపంచానికి తెలంగాణ రైజింగ్ లక్ష్యాలు

## విస్తృతంగా ప్రచారం చేయండి

## లండన్లో తెలుగు ప్రవాసులకి

## సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

**లండన్ :** ప్రజా ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్లో తెలుగు ప్రవాసులకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చా రు. సీఎం రేవంత్రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం లండన్లోని తెలుగు ప్రవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై తెలుగు ఎన్నారైలతో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. "ఈ భేటీలో తెలుగు సమాజం ప్రతినిధులతో సీఎం రేవంత్రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయంగా ముచ్చటిం చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసులు తమవంతు భాధ్యతగా భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. । తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా బలంగా ప్రచారం చేస్తూ, రాష్ట్రానికి అత్యుత్తమ రాయబారులుగా నిలవాలని ఆకాంక్షించారు.

# సీపీఎస్ రద్దు చేస్తే మళ్లీ గెలిపిస్తాం

## లేదంటే రేవంత్ సర్కారు అంతానికి ఇదే ఆరంభం

## టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

## ఎల్బీ స్టేడియంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల గర్జన

## పాత పెన్షన్ ఇచ్చేది రేవంతన్ననే అని నినాదాలు

## 'కాంగ్రెస్ మ్యానిఫెస్టో డే' నవంబరు 17లోగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్

## లేదా.. ఆరోజు సామూహికంగా సెలవు పెట్టి జిల్లాకేంద్రాల్లో సత్యాగ్రహ దీక్ష చేస్తాం

## టీఎస్సీపీఎస్ఈయూ నేతల హెచ్చరిక



**హైదరాబాద్, ఆగస్టు 23 :** కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధా నాన్నే కొనసాగిస్తామని గత ఎన్నికల మ్యానిఫె స్టోలో హామీ ఇచ్చినందుకే కాంగ్రెస్కు ఓటేశాం. గెలిపించాం. ఆ హామీని నెరవేస్తే మళ్లీ మళ్లీ గెలి పించుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వానికి జీవి తాంతం రుణపడి ఉంటాం.. లేదంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వ అంతానికి ఈ సభే ఆరంభం అవుతుంది" -అని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్సీపీఎస్ఈయూ) రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ హెచ్చరిం చారు. రాజస్థాన్, ఛత్తీస్ గడ్, ఝార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్ తరహాలోనే. తెలంగాణలోనూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. 'కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో డే' అయిన నవంబర్ 17 నాటికి ప్రభుత్వం సీపీఎస్ రద్దుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. లేదంటే ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యా యులందరూ సామూహికంగా సెలవులు పెట్టి, జిల్లా కేంద్రాల్లో సత్యాగ్రహ దీక్షలతో తమ ఆవేద నను ప్రభుత్వానికి తెలియజేస్తారని పేర్కొన్నారు. జూలై 11న ప్రారంభమైన 41 రోజుల సుదీర్ఘ జనజాగరణ యాత్రకు ముగింపుగా టీఎస్ సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్బీ స్టేడియంలో ఎల్బీ స్టేడియంలో జరిగిన జనజాగరణ సభలో ప్రసంగిస్తున్న సీపీఎస్ ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ నిర్వహించిన జనజాగరణ బహిరంగ సభలో ఆయన ఈ ప్రకటన చేశారు. కాగా.. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి ఉద్యోగ, ఉపాధ్యా యులు పెద్దఎత్తున తరలివచ్చారు. హోరు వర్షంలో సైతం వారంతా కదలకుండా అలాగే ఉండిపో యారు. సభ ప్రాంగణంలోని భారీ స్క్రీన్ల పై రాహుల్, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే, రేవంత్, భట్టి తదితరులు తెలంగాణలో పాత పెన్షన్ పునరుద్ధర ణపై గతంలో ఇచ్చిన హామీల వీడియోలను ప్రద ర్శించారు. ఇక.. సభకు హాజరైన ఉద్యోగ, ఉపాధ్యా యులంతా... "మాకు పాత పెన్షన్ కావాలి.. అది ఇచ్చేది రేవంతన్ననే" అని నినాదాలు చేశారు.

### షేర్ మార్కెట్ ఆధారిత పెన్షన్ వద్దు..

సభలో ప్రసంగించిన టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ. "నాడు పీసీసీ అధ్యకుడిగా మా సమస్య తెలిసి, పెన్షన్ విలువను గుర్తిం చి మ్యానిఫెస్టోలో సీపీఎస్ రద్దు అంశాన్ని పెట్టారు. నేడు నిర్ణయాధికారం మీ చేతుల్లోనే ఉంది. మీరు మాకు పాత పెన్షన్ పునరుద్ధరించండి. మిమ్మ ల్ని మేము మళ్లీ గెలిపించుకుంటాం' అని రేవంత్ను ఉద్దేశించి పేర్కొన్నారు. 22 ఏళ్లుగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కరువైందని, ఎన్నో వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందో ళన వెలిబుచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికి 5 వేలకు పైగా రిటైర్మెంట్లు జరిగాయిగానీ.. ఏ ఒక్కరికీ కనీసం 5వేల రూపాయల పెన్షన్ కూడా అందడం లేదన్నారు." ఇక. సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల వృద్ధాప్యం, వారి భవిష్యత్తు అంతా షేర్ మార్కెట్ పాలవుతోం దని.. టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. 'జీవిత కాలం ప్రభుత్వానికి సేవ చేస్తే ఆఖరుకు మన పెన్షన్ నిధులను షేర్ మార్కెట్ దయాదాక్షిణ్యాలపై వదిలే యడం ఏమాత్రం న్యాయం కాదు. మనకు కావాల్సిం ది షేర్ మార్కెట్ ఆధారిత పెన్షన్ కాదు. భరోసా నిచ్చే పాత పెన్షన్ కావాలి" అని తేల్చిచెప్పారు.

# రాజయ్య, ఈటలను అర్ధరాత్రే బీఆర్ఎస్ నుంచి గెంటేయలేదా..?

## మోదీ, అమిత్లకు వ్యతిరేకంగా బీజేపీలో ఎవరైనా మాట్లాడగలరా..?

## సురేఖ, ఇతర నేతలపై క్రమశిక్షణ కమిటీ, ఏఐసీసీలదే తుది నిర్ణయం: మహేశ్ గౌడ్

**నిజామాబాద్, ఆగస్టు 23 :** కాంగ్రెస్లో ప్రజా స్వామ్య స్వేచ్ఛ ఎక్కు వగా ఉంటుందని, అది ఏ ఇతర పార్టీలో ఉండ దని.. అలాగని హద్దులు దాటి మాట్లాడితే ఎంతటి వారినైనా ఉపేక్షించబో మని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి అప్పటి డిప్యూటీ సీఎం రాజయ్యను, ఈటల రాజేందర్ను ఆర్ధరాత్రే గెంటేయలేదా..? బీజేపీలో మోదీ, అమితాలకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడగలరా..? అని ప్రశ్నించారు.



ఆదివారం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్లో ఉన్న స్వేచ్ఛ ఇతర ఏ పార్టీలో ఉండదన్నారు. పార్టీలో ఏవైనా ఇబ్బందులుంటే తనకు గానీ, ఏఐసీసీ ఇన్చా ర్లకు గానీ లేదా కేసీ వేణుగోపాల్, మల్లికార్జున ఖరేల దృష్టికి తీసుకెళ్లాలే తప్ప పార్టీ లైన్ దాటి బహిరంగ విమర్శలు చేస్తే అస్సలు సహించబోమని తేల్చి చెప్పారు. నామినేటెడ్ పదవుల భర్తీలో కాంగ్రెస్ కోసంకష్టపడిన వారికే పదవులు ఉంటాయని.. పాత నేత లకు 80 శాతం పదవులు, కొత్త నేతలకు 20 శాతం పదవులు ఇస్తామని తెలిపారు. కొండా సురేఖ. ఇతర నేతల విషయంలో క్రమశిక్షణ కమిటీ, ఏఐసీసీలు తుది నిర్ణయం తీసుకుంటాయని స్పష్టం చేశారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నగేశ్ రెడ్డి, పాల్గొన్నారు.


SCHOOL OF
# EDU APPROACH
EDU APPROACH PROFESSIONALS PVT. LTD.

5 YEARS OF TRANSFORMING ASPIRATIONS INTO ACHIEVEMENTS

## *From Rural Roots to* REMARKABLE RESULTS!

**WE TEACH. WE TRAIN. WE TRANSFORM.**

For talented and hardworking students from rural areas who are not studying in corporate schools, we provide the right guidance, training and support to help them achieve top results in competitive exams and beyond.





**YAMSANI SHIVA KUMAR**
Chairman & Chief Mentor – Physics
24+ Years of Excellence in Teaching & Mentoring

OPPORTUNITY
+ GUIDANCE
+ CONSISTENT TRAINING
EXTRAORDINARY FUTURES

### WHO CAN JOIN?
- Students from rural areas
- Not studying in corporate schools
- Passionate about learning
- Willing to work hard and improve

### WHAT WE DO?
- Identify potential
- Strengthen fundamentals
- Provide expert training
- Build confidence & discipline
- Guide towards top achievements

### WE TRAIN YOU FOR
- JEE (Mains & Advanced)
- NEET
- IIT FOUNDATION (Classes 6 – 10)

& Other Competitive Exams

### OUR APPROACH
- **FOUNDATION BUILDING** — Strong basics in concepts & problem solving
- **CONCEPT CLARITY** — Easy explanations with real-life examples
- **REGULAR PRACTICE & TESTS** — Topic tests, Weekly tests & Full length mock tests
- **PERSONALIZED MENTORING** — Individual attention & doubt clarification
- **MOTIVATION & DISCIPLINE** — Building a winning mindset & study habits
- **RESULT ORIENTED TRAINING** — Focused strategy to achieve top rank

### WHY CHOOSE US?
- Expert Faculty with 24+ Years of Excellence
- Rural Student Friendly Approach
- Affordable & Value for Money Coaching
- Proven Track Record of Student Success
- Support Beyond Classroom

WE BELIEVE IN YOUR POTENTIAL. WE BUILD YOUR FUTURE.

**IF YOU HAVE THE DREAM, WE HAVE THE DIRECTION!**
Take the first step today. Your journey to success starts here!

## *LIMITED SEATS! ENROLL TODAY!*
Don't let your background limit your future.
We are here to change it.

CALL / WHATSAPP NOW
# 94904 55545
WhatsApp for Enquiries
eduapproach@gmail.com
www.schoolofeduapproach.com

SCAN TO ENQUIRE

GUIDING MINDS | BUILDING FUTURES | CREATING POSSIBILITIES

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 24 ఆగస్టు 2026


# రేవంత్ సర్కారు ఐదేళ్లు ఉండేలా లేదు

**అంతర్గత కుమ్ములాటలు, అవినీతి వల్ల కూలిపోయేలా ఉంది**

**22ఏ పేరిట రియల్ ఎస్టేట్ దోపిడీకి తెగబడ్డారు**

**అర్బన్ నక్సల్స్, అల్ట్రా లెఫ్ట్ భావజాలం నుంచి పుట్టిందే జెన్ జీ**

**రీయింబర్స్మెంట్ బకాయిల కోసం నేటి నుంచి దీక్ష చేపడతాం**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు**

**హైదరాబాద్, ఆగస్టు 23 :** అంతర్గత కుమ్ములాటలు, అవినీతి వల్ల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే స్థితికి చేరుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడం అనుమానాస్పదమేనని తెలి పారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలకు నిధుల విడుదలను డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి 48 గంటల పాటు నిరాహార దీక్ష చేపడుతున్నానని ప్రక టించారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్లో ఆది వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా పడకేసిందని, ముఖ్యంగా విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని ఆవేదనవ్యక్తం చేశారు. హైకోర్టు మొట్టికా యలతోనే రేవంత్ ప్రభుత్వం నడిచే పరిస్థితిలో ఉన్నదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం తన వైఫల్యాలు, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే ఆందోళనలను యత్నిస్తోందని ప్రతిపక్షాల అణచివేసేందుకు మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో 10 నుంచి 15 శాతం కమీషన్లు ఉంటే, నేడు కాంగ్రెస్ ఏకంగా 30 శాతం కమీషన్ల సర్కారుగా మారిందని రాంచంద్రరావు ఆరోపించారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని, బిల్డర్లను 22ఏ నిబంధనల పేరిట వేధిస్తూ భారీ దోపిడీకి తెగబడ్డారని విమర్శించారు. బీఆర్ఎ సిది కుటుంబ పాలనైతే, రేవంత్ బ్రదర్స్ పాలనని దుయ్యబట్టారు. భూముల సమస్యపై బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నాయక త్వంలో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్ర మాలు, పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక, ఎన్నికల సమయంలో యూత్ డిక్లరేషన్ పేరిట విద్యార్థులకు, నిరుద్యోగులకు తీపి కబుర్లు చెప్పిన రాహుల్ గాంధీకి తెలంగాణాలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీకి దమ్ముంటే హైదరాబాద్ వచ్చి విద్యార్థుల సమస్యలపై 'చాత్రోంకీ గూంజ్ చేపట్టి సమాధానం చెప్పా లని సవాల్ విసిరారు. జెన్జ వంటి పదజాలాలు అర్బన్ నక్సల్స్ అల్ట్రా లెఫ్ట్ భావజాలాల నుంచి వచ్చినవే నని, దేశంలో ఉన్నది 'యువ భార త్' మాత్రమేనని రాంచంద్రరావు స్పష్టం చేశారు. ఇక, ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధా నిగా 25 ఏళ్ల సుపరిపాలనా ప్రస్థానాన్ని పూర్తి చేసు కుంటున్న సందర్భంగా సెప్టెంబరు 17 నుంచి అక్టో బరు 17 వరకు రాష్ట్రంలో మోదీ.. 25 సేవా సంకల్ప అభియాన్ పేరిట రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్, వ్యాసరచన పోటీలు లు వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.

### దీక్ష ఆగదు.. పోలీసు ఆంక్షలకు భయపడం

విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల కోసం నిరాహార దీక్ష నిర్వహించి తీరుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచంద్రరావు తేల్చి చెప్పారు. పోలీసుల ఆంక్షలకు భయపడబోమని స్పష్టం చేశారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయ ప్రాంగ ణంలో దీక్ష చేస్తామని తెలిపారు. తనతోపాటు తమ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా దీక్షలో పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.12వేల కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఆ నిధులు విడుదల చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల వల్ల దాదాపు 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని రాంచందర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8,000 కోట్లు బకాయి పెడితే, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ మరో రూ.4,000 కోట్లు అదనంగా పెంచిం దని మండిపడ్డారు. హైకోర్టు చీవాట్లు పెట్టిన తర్వాత.. వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తుగా రూ.2,000 కోట్లు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ పైసా ఇవ్వలేదని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. రాంచంద్రరావు నిర్వహించ తలపెట్టిన నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారని, అయినా పార్టీ కార్యాలయ ఆవర ణలో ఆయన దీక్ష చేస్తారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ తెలిపారు.

# 22ఏ రద్దు చేయకపోతే అసెంబ్లీని స్తంభింపజేస్తం

**వేలాది మంది బాధితులతో సచివాలయాన్ని ముట్టడిస్తం**

**22ఏ ప్రభావిత ప్రాంతాల్లో మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటన**

**మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లో 'నిషేధిత' బాధితులకు భరోసా**



**హైదరాబాద్. ఆగస్టు 23 :** 22ఏ రద్దు చేయకపోతే అసెంబ్లీని స్తంభింపజేస్తామని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 22ఏ నిషేధిత జాబితా ముసుగులో ప్రజల ఆస్తులను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ కుట్రపూరితంగా సిద్ధం చేసిన 22ఏ నిషేధిత జాబితాను తక్షణమే రద్దు చేయకపోతే వేలాది మంది బాధితులతో సచివాలయాన్ని ముట్టడిస్తామని చెప్పారు. మేడ్చల్ జిల్లా బోడుప్పల్ పరిధిలోని తిరుమల మె డోస్, లక్ష్మీగణపతి, హేమనగర్ కాలనీల్లో ప్ర భావిత ప్రజలకు బీఆర్ఎస్ భరోసానిచ్చేలా ఏ ర్పాటు చేసిన బహిరంగ సభలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. మధ్యతరగతి ప్రజలు కష్టార్జితం, బ్యాంకు రుణంతో కట్టుకున్న ఇండ్లను కూడా నిషేధించి ఆస్తులపై హక్కులు లేకుండా చేసి పొట్టకొడుతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్రం 1999లోనే రద్దు చేసిన యూఎల్‌సీతో జనాలను బ్లాక్‌మెయిల్ చేస్తున్నదని, వైఎస్ఆర్ హయాంలోనూ ఈ చట్టా న్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించింద ని గుర్తుచేశారు. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ జనాల మీదికి ఈ చట్టాన్ని ఎగదోసి దందాలకు తెగబడుతున్నదని ఆరోపించారు. దీంతో రాష్ట్ర ఖజానాకు వచ్చే ఆదాయానికి గండిపడుతున్నదని, ఈ జాబితా మాటున కాంగ్రెస్ రాబందులు అక్రమ దందాకు తెరలేపారని మండిపడ్డారు. 30శాతం కమీషన్ల కోసం ప్రజల ఆస్తులను నిషేధించి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి దందాలు చేస్తున్నారని ఆ రోపించారు. ఈ దందాలకు రెవెన్యూ మంత్రి పొంగులేటి నైతిక బాధ్యత వహించి రాజీనా మా చేయాలని డిమాండ్ చేశారు.ఝఎజూఝఅస్త్రఅం ట జశ్రీవష్ఱశీఅం

### సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల ఎకరాలను నిషేధించిన కాంగ్రెస్ ప్రభుత్వం, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు, కోర్ సిటీలోని కాలనీలను కూడా విడిచిపెట్టలేదని హరీశ్‌రావు చె ప్పారు. మేడ్చల్ జిల్లాలో 6వేలు, రంగారెడ్డిలో 7,500, యాదాద్రి జిల్లాలో 40వేల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా అంగీకరించారని గుర్తుచేశారు. ఓవైపు ప్రభుత్వ భూములను అమ్ముకుంటూనే, మరోవైపు పేద, మధ్యతరగతికి చెందిన ప్రైవేట్ ఆస్తులపై కాంగ్రెస్ రాబందులు కన్ను వేశారని విమర్శించారు. రాత్రికి రాత్రే భూభారతి పోర్టల్ నుంచి 22ఏ నిషేధిత జా బితా వివరాలను ప్రభుత్వం ఎందుకు మా యం చేసిందని, హైదరాబాద్ నగర సమాచారాన్ని ఎందుకు బ్లాక్ చేసిందని ప్రశ్నించారు. దీని వెనుక కుట్ర ఉన్నదని ఆరోపించారు. 2023 డిసెంబర్ నుంచి ఏ భూములను 22ఏలో చేర్చారో, దేని ఆధారంగా తొలగించారో సమగ్ర ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని, దీనిపై హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ దగాపై సమరభేరి

**సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ ఆందోళనలు**

**రాష్ట్రవ్యాప్తంగా వారంపాటు వినూత్న నిరసనలు**

**ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు,**

**6 గ్యారెంటీల మోసాన్ని ఎండగట్టేందుకు సిద్ధం**

**కాంగ్రెస్ సర్కార్ బాకీకార్డులతో ఇంటింటికీ వెళ్లాలి**

**కాంగ్రెస్ పార్టీ మోసాలను ఊరూరా వివరించాలి**

**రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి**

**యువతను ఆకర్షించే కార్యక్రమాలు చేపట్టాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**



రేవంత్ ప్రభుత్వం ఏ విధంగా ప్రజలను మోసం చేసిందో అన్నీ వర్గాలకు అర్థమయ్యేలా వివరించేందుకు సెప్టెంబర్ 2 నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

**హైదరాబాద్, ఆగస్టు 23 :** వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి మోగించనున్నది. సబ్బండవర్గాలను దగా చేస్తున్న సర్కార్‌ను ఎండగట్టేందుకు సిద్ధమైంది. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి.. వంద రోజుల్లో ఆరుగ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి.. 13 డిక్లరేషన్ల పేరిట 420 హామీలు అమలు చేస్తామని ఊదరగొట్టి.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పెద్దఎత్తున కార్యాచరణ సిద్ధం చేసింది బీఆర్ఎస్.స్థానిక నగర గైడ్‌లను పరిశీలించడం సెప్టెంబర్ 2 నుంచి వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని, వినూత్న నిరసన కార్యక్రమాలతో సర్కార్ మోసాలు, వైఫల్యాలను ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. ముఖ్యంగా యువతను ఆకట్టుకొనేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. ఈ మేరకు ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. పార్టీ సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కమిటీ బాధ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు సూచనలు, సలహాలతో నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనలో చేసిన మోసాలు, హామీల అమల్లో వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి వర్గానికీ చేరేలా వారంపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

### శ్రేణులన్నీ ఏకతాటిపైకి రావాలి..

రాష్ట్రవ్యాప్తంగా గులాబీ పార్టీ శ్రేణులు ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా చేపట్టిన కార్యాచరణను విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీల్లో వెయ్యి రోజులైనా ఏ ఒక్కటి సంపూర్ణంగా నెరవేర్చకుండా అన్ని వర్గాలను ధోకా చేసిందని ధ్వజమెత్తారు. పాలనా వైఫల్యం, ప్రభుత్వ పెద్దల అవినీతి, పార్టీ నేతల అరాచకాలపై తెలంగాణ ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. సబ్బండ వర్గాలను పట్టిపీడిస్తున్న కాంగ్రెస్ పాలనా వైఫల్యాలు, అవినీతి, అరాచకాలు, భూదందాలు, దౌర్జన్యాలు, వనరుల దోపిడీకి పాల్పడుతున్న తీరును నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ముందుంచాలని ఉద్బోధించారు.

### ప్రజాసమస్యలను ప్రస్తావించాలి..

వారం రోజులపాటు చేపట్టనున్న నిరసన కార్యక్రమాలు కేవలం హామీల చుట్టూ కాకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చోటుచేసుకున్న వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానంగా ప్రస్తావించాలని కేటీఆర్ కోరారు. ఆయా వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల తాలూకూ బకాయిలను మరోసారి బాకీ కార్డుల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా రైతులు, రైతుకూలీలు, వృద్ధులు, విద్యార్థులు, యువత, మహిళలకు ప్రతినెలా ఇస్తామన్నా ఆర్థిక సాయం ఎంతమేరకు పేరుకుపోయిందో బాకీ కార్డుల ద్వారా విడమరిచి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

### ఆడబిడ్డల నుంచి అన్నదాతల వరకు దగా..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతి ఒకరినీ మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. ప్రతి వర్గానికీ ఇచ్చిన హామీలు, వాటి అమల్లో వైఫల్యాలు, ఆయా వర్గాలకు దక్కాల్సిన ప్రయోజనాలు, బకాయిల వివరాలను ప్రజల ముందు ఉంచాలని సూచించారు. విద్యార్థులకు రూ.12 వేల కోట్లకుపైగా ఫీజులు చెల్లించకుండా, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అటకెకించిన కాంగ్రెస్ తీరును అన్ని కాలేజీల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను ప్రజల్లో విస్తృతతంగా చర్చకు తీసుకురావాలని సూచించారు. యువతకు ఏ విధంగా ఉద్యోగాలు ఇవ్వకుండా, హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం మోసం చేసిందో ఇప్పటికే సరూర్‌నగర్‌లో నిర్వహించిన సభ, యువ సంగ్రామ సదస్సు ద్వారా ఎండగట్టామని గుర్తుచేశారు. ఇప్పుడు వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి సంబంధించిన కార్యాచరణలో భాగంగా మరోసారి యువతకు కాంగ్రెస్ చేసిన మోసాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు.

### ఒకే తరహా కార్యక్రమాలకు పరిమితం కావొద్దు..

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చిన ఆటో డ్రైవర్లు, ఆడబిడ్డలు, అన్నదాతలు, గిరిజనులు, దళితులు, బీసీలు, ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా ప్రతి ఒక వర్గాన్నీ ప్రత్యేకంగా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని వారికి అర్థమయ్యేలా వివరించాలని కేటీఆర్ సూచించారు. ఆయా వర్గాల సమస్యలకు అనుగుణంగా కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. ఏడు రోజులు నియోజకవర్గాల్లో మహిళలు, రైతులు, యువకులు, విద్యార్థులు, దళితులు, బీసీలు, గిరిజనులు తదితర వర్గాలను ప్రత్యేకంగా కలుస్తూ, వారి సమస్యలు ప్రస్తావిస్తూ ముందుకెళ్లాలని పేర్కొన్నారు. హామీలతోపాటు వెయ్యి రోజుల వైఫల్యాలనూ ఎండగట్టాలని అన్నారు. వెయ్యి రోజుల్లో ప్రభుత్వం ఎన్ని రంగాల్లో వైఫల్యం చెందిందో, ఎన్ని రంగాల్లో అట్టర్ ఫ్లాప్ పరిపాలన సాగించిందో ప్రజలకు గుర్తుచేయాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలను గుర్తించి వాటిపై ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, వాస్తవంగా జరిగిన పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు.

### సోషల్ మీడియాతో కొత్తతరానికి చేరువ కావాలి..

కొత్తతరం పిల్లలకు చేరువయ్యేలా ఈ కార్యక్రమాలు ఉండాలని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని అన్నారు. సోషల్ మీడియాను ఒక పదునైన అస్త్రంగా ఉపయోగించుకుని వినూత్నమైన కార్యక్రమాలు, ప్రచార రూపాలతో కాంగ్రెస్ వైఫల్యాలను కొత్త తరానికి చేరేలా చూడాలని కోరారు. వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌చార్జులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు సహా అన్ని స్థాయిల నాయకులు పాల్గొనాలని కేటీఆర్ సూచించారు. ప్రతి నియోజకవర్గం, మండల కేంద్రం, గ్రామం, వార్డు స్థాయిలో పార్టీ శ్రేణులన్నీ కదిలి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలను ఎంతమేరకు వీలైతే అంత వినూత్న తరహాలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యేలా వివిధ రూపాల్లో, వినూత్నంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు తమ నైపుణ్యాన్ని చూపాలని, చతురతను ప్రదర్శించాలని కోరారు.

# ఖర్గేతో సురేఖ భేటీ?

**బెంగళూరుకు వెళ్లి కలిసిన మంత్రి**

**15 నిమిషాలపాటు సమావేశం**

**కాంగ్రెస్ ని , గాంధీ కుటుంబాన్ని విమర్శించలేదని చీఫ్ కు వివరణ**

**పార్టీకి, సీఎంకు వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్న ఖర్గే**

**క్రమశిక్షణ కమిటీకి వివరణ ఇవ్వాలని సూచన**

**రెండుసార్లు ఇచ్చానన్న మంత్రి**




**హైదరాబాద్, ఆగస్టు 23 :** రాష్ట్ర కాంగ్రెస్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ ఆదివారం ఏఐసీసీ అధ్య క్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఆమె బెంగళూ రుకు వెళ్లినట్లు గాంధీభవన్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నాలుగు రోజుల క్రితం కొండా సురేఖ కుమార్తె సుస్మిత.. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఇందుకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన పోకాజ్ నోటీసుకు కొండా సురేఖ సమాధానం. కూడా ఇవ్వడంతెలిసిందే. అయితే కొండా సురేఖే వెనక ఉండి తన కూతురితో మాట్లాడించారని, ఇందుకు మంత్రిపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని పలు వురు ఎమ్మెల్యేలు కోరుతున్నారు. ఆమెను మంత్రి వర్గం నుంచి తప్పిస్తారన్న ప్రచారం కూడా జరుగు తోంది. ఈ నేపథ్యంలో సురేఖ రాష్ట్ర నాయకుల అపాయింట్మెంట్ కోరినప్పటికీ వారు అందుబాటు లోకి రాకపోవడంతో.. ఆమె బెంగళూరు వెళ్లి ఖర్గేను కలిశారని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ఆది వారం మధ్యాహ్నం సమయంలో సుమారు 15 నిమిషాలపాటు ఖర్గేతో ఆమె భేటీ అయినట్లు, తన కూతురు చేసిన వ్యాఖ్యల తర్వాత జరిగిన పరిణా మాలను ఆయనకు వివరించినట్లు చెబుతున్నాయి. ఈ సందర్భంగా.. తాము కాంగ్రెస్ పార్టీని, గాంధీ కుటుంబాన్ని విమర్శించలేదని, కొందరు కావాలనే తమను టార్గెట్ చేశారని సురేఖ చెప్పినట్లు సమా చారం. ఖర్గే కూడా కొండా సుస్మిత చేసిన వ్యాఖ్య లపై ఆరా తీసినట్లు, పార్టీకి, ముఖ్యమంత్రికి వ్యతిరే కంగా మాట్లాడటం మంచిది కాదని అన్నట్లు గాంధీభవన్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. క్రమశి క్షణ కమిటీకి వివరణ ఇవ్వాలని సురేఖకు చెప్పగా.. ఇప్పటికే రెండుసార్లు వివరణ ఇచ్చానని ఆమె తెలి పినట్లు సమాచారం. అయితే ముఖ్యమంత్రి రేవం త్రెడ్డి కొద్దిగంటల్లో లండన్ నుంచి హైదరాబాద్కు చేరుకోనుండగా.. కొండా సురేఖ ఏఐసీసీ అధ్యక్షు డితో బేటీ కావడం హాట్ టాపిక్ గా మారింది.

# అంతరిక్షంలో అద్భుతాలు చేద్దాం!

**ప్రపంచ ప్రతిభను అయస్కాంతంలా ఆకర్షిద్దాం**
**అందుకు తగిన వాతావరణం సృష్టిద్దాం**
**అంతరిక్ష రంగంలో గట్టి పోటీ ఇద్దాం**
**రిస్క్ తీసుకునే వారికి భరోసా ఇస్తాం**
**స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులకు ప్రధాని మోడీ పిలుపు**



**న్యూఢిల్లీ:** ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత అంతరిక్ష స్టార్టప్లను ప్రశంసించారు. కొత్త రంగంలోకి ప్రవేశించి ధైర్యం చూపినందుకు వారిని అభినందిస్తూ, ప్రపంచవ్యాప్త ప్రతిభను భారత అంతరిక్ష రంగం వైపు ఆకర్షించేలా ఒక ప్రత్యేక వాతావరణం సృష్టించాలని పిలుపునిచ్చారు.ఆదివారం సోషల్ మీడియాలో భారత అంతరిక్ష స్టార్టప్ల సీఈఓలు, వ్యవస్థాపకు లతో తాను జరిపిన సమావేశం వీడియోను పంచుకున్న ప్రధానమంత్రి మోడీ, వారి శక్తి, ఆశయాలకు తాను ఎప్పటిలాగే ఆకర్షితుడిని అయ్యానని పేర్కొన్నారు. భారత అంతరిక్ష ప్రయాణం గురించి వారి అవగాహనలు, ఆశావహ దృక్పథం అందరికీ నచ్చుతాయని అన్నారు. భారత అంతరిక్ష ప్రయాణంలో మీకు ఏది ఎక్కువ ఉత్సాహం కలిగిస్తుందో చెప్పండని ప్రజలను అడిగారు.

### మీ నమ్మకాలకు తగ్గట్టుగా నిలకడైన విధానాలు

సీఈఓలు, వ్యవస్థాపకులతో మాట్లాడుతూ ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వ్యక్తులు ఈ రంగంలో జీవితాన్ని నిర్మించుకోవా లనుకుంటే భారత్కు రావాలని భావించేలా ఒక ప్రత్యేక వాతావరణం సృష్టించాలని నమ్ముతున్నా ను. వారు భారత స్టార్టప్లో చేరాలి లేదా భారత అంతరిక్ష సంస్థలో చేరాలి అని భావించాలి. స్థిరమైన విశ్వసనీయ ప్రభుత్వ విధానాలు చాలా ముఖ్యమని ప్రధానమంత్రి మోడీ అన్నారు. ఎందుకంటే అవి రిస్క్ తీసుకునే వ్యాపార వేత్తలకు పెట్టుబడి పెట్టేందుకు విశ్వాసం కలిగిస్తాయి. కొత్త రంగంలో మీరు ధైర్యం చూపారు అని ప్రధాన మంత్రి అన్నారు. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే మీరు ప్రభుత్వంపై విశ్వాసం పెట్టారు. మేము తీసుకునే నిర్ణయాలు ఎల్లప్పుడూ స్థిరంగా ఉండాలని నా అభిప్రా యం. వాటిని నిరంతరం మార్చకూడదు. అలా చేస్తే రిస్క్ తీసుకోవాలనుకునే వారికి భరోసా కలుగుతుంది. వారి స్వంత తప్పిదం వల్లఏదైనా జరిగితే అది వేరే విషయం కానీ ఎవరూ వారిని వదిలిపెట్టరు అనే నమ్మకం ఉండాలి. అటు వంటి విశ్వాసాన్ని నిర్మించడమే మా లక్ష్యం అని ఆయన చెప్పారు. భారత్ అంతరిక్ష రంగం ప్రపంచ ప్రతిభా సమూ హాన్ని ఆకర్షించగలదని ప్రధానమంత్రి మోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మొత్తం ప్రతిభాసమూహాన్ని అయస్కాం తంలా ఆకర్షించగలమని, అది మనకు అపార బలంగా మారుతుందని నేను నమ్ముతున్నాను అని అన్నారు.

### రైతుల దిగుబడిపెంపుదలకు సాయపడండి

వ్యవసాయ రంగంతో పనిచేస్తున్న అంతరిక్ష సాంకేతిక సంస్థలు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, శాఖలతో సహకరించి రైతులు మెరుగైన నిర్ణయాలు తీసుకుని దిగుబడిని పెంచుకునేలా సహాయం చేయవచ్చని చెప్పారు. ప్రపంచం అంతరిక్షరంగం గురించి ఆలోచించి నప్పుడు భారత్ వైపు చూసేలా ఒక వ్యవస్థ, వాతావరణం సృష్టించాలని ప్రధానమంత్రి పిలుపుని చ్చారు. ఆటల్ టింకరింగ్ ల్యాబ్స్ మరింత సన్నిహిత సహకారం కావాలని అన్నారు. దీనివల్ల చిన్న వయస్సునుంచే పిల్లల్లోఅంతరిక్షరంగం ట్ల ఉత్సుకత ఆసక్తి పెరుగు తాయని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో అంతరిక్ష రం గంలో పనిచేస్తున్న 20 స్టార్టప్ సీఈఓలు వ్యవస్థాపకులు పాల్గొన్నారు. 2023, ఆగస్టు 23న చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువం సమీపంలో విజయవంతంగా, మృదువైన ల్యాండింగ్ చేసిన చారిత్రక విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఈ రోజును జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటు న్నారు. భారత్ ప్రపంచంలో నాల్గవ దేశంగా చంద్రునిపై అంతరిక్షనౌకను దించి దక్షిణ ధ్రువం సమీపంలో ల్యాండ్ చేసిన మొదటి దేశంగా నిలిచింది.

### ప్రతిభ, నాణ్యతలో రాజీలేదు

మనం అత్యధికంగా ఖర్చుపెట్టే పోటీదారులం. ప్రతిభ, నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తి లేదు. మన దేశ ప్రజలు సహజంగా రిస్క్ తీసుకునే సామర్థ్యం ఎక్కువగా కలిగి ఉన్నందున మనం త్వరగా మనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోగలం అని మోడీ చెప్పారు. అంతరిక్ష సంస్థలు తమ సాంకేతికతలకు కొత్త అనువర్తనాలను అన్వేషించాలని, ప్రజల జీవితాలను ఎలా సులభతరం చేయవచ్చో దృష్టి సారించాలని ప్రధానమంత్రి ప్రోత్సహించారు. అంతరిక్ష రంగ సంస్థలు ఇతర రంగాల్లో పనిచేస్తున్న సంస్థలతో మరింత సహకారం పెంచుకోవాలని సూచించా రు.ఉదాహరణగా అంతరిక్ష వ్యర్థాలపై పనిచేస్తున్న సంస్థలు పర్యావరణ సంస్థలతో కలిసి పనిచేసి తమ సాంకేతికతలను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవచ్చని అన్నారు.

# 2035 నాటికి అంతరిక్ష కేంద్రం రెడి

**ఈ ఏడాది ఎనిమిది మిషన్లు లక్ష్యం**
**నాలుగు నెలల్లో మానవ రహిత మిషన్**
**ఇస్రో చైర్మన్ డా.వి.నారాయణన్ వెల్లడి**



**గాంధీనగర్:** అహ్మదాబాద్లో జరిగిన మూడో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి నారాయణన్ మాట్లా డుతూ 2035 నాటికి భారత్ సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత భారతీయ అంతరిక్ష కేంద్రంలోని తొలి మాడ్యూల్కు ఇప్పటికే ఆమోదం లభించిందని ఆయన వెల్లడించారు.ఈ సంవత్సరం ప్రయోగ వాహనాలు, ఉపగ్రహాలు రెండింటినీ కలిపి ఎనిమిది మిషన్లను ప్రయోగించాలని లక్ష్యంగా పెట్టు కున్నామని నారాయణన్ ప్రకటించారు. మన ఆకాంక్షల విషయానికి వస్తే ఈ ఏడాది ఎనిమిది ప్రయోగ వాహన మిషన్లు ఉపగ్రహ మిషన్లను ప్రయోగించాలని లక్ష్యం నిర్దేశించుకున్నామని ఆయన అన్నారు. గగన్యాన్ మానవ సహిత అంతరిక్ష యాత్ర కార్యక్రమం గురించి మాట్లాడుతూ గగన్యాన్ కార్యక్రమం చాలా సంక్లిష్టమైనది. సాంకేతికతతో నిండినదని అందరికీ తెలుసు. మానవులను సురక్షితంగా అంతరిక్షంలోకి పంపి తిరిగి తీసుకురావడం సవాలుతో కూడిన పని. కార్యక్రమ లక్ష్యాల వైపు మేము శ్రద్ధగా పనిచేస్తున్నాం. ఈ సంవత్సరం తొలి మానవ రహిత మిషన్ ను నిర్వహిస్తామని ప్రకటించడానికి సంతోషంగా ఉంది. ఆ తర్వాత మానవ సహిత మిషన్ నిర్వహిస్తామని నారాయణన్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు సైడ్లైన్లో ఉన్నాయని ఆయన చెప్పారు. గగన్యాన్ కార్యక్రమంపై పనిచేస్తున్నాం. భారత్ 61 ఏళ్ల క్రితం అంతరిక్ష కార్యక్రమం ప్రారంభించింది. ఈరోజు మేము సామాన్య ప్రజలకు 508 పైగా రంగాల్లో సేవలు అందిస్తున్నాం. వీటిలో భూపరిశీలన, రిమోట్ సెన్సింగ్, టెలికమ్యూనికేషన్లు, టెలివిజన్ ప్రసారాలు, టెలి ఎడ్యురేషన్, విపత్తు హెచ్చరికలు, ప్రతి పౌరుని భద్రత, రక్షణ నావిగేషన్,రియల్ టైమ్ పర్యవేక్షణ ట్రాకింగ్ వంటివి ఉన్నాయని ఇస్రో చీఫ్ వివరించారు.

# జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా గడల శ్రీనివాస్

**ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటన**
**ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లోనూ పోటీ**
**జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ ప్రకటన**



**హైదరాబాద్ :** ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తమ అభ్యర్థిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావును జనసేన పార్టీ ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం అధికారికంగా వెల్లడిం చింది. ప్రస్తుతం జనసేన అధికార ప్రతినిధి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ సమన్వయకర్తగా ఉన్న డాక్టర్ గడల గతంలో రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులుగా పనిచేశారు. డాక్టర్ గడల శ్రీనివాసరావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దించాలనే ప్రతి పాదనను జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి, రాము తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి శంకర్ గౌడ్ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. గడల అభ్యర్థిత్వానికి జనసేన చీఫ్ సుముఖత వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆ స్థానంలో ఎమ్మెల్సీగా ఉన్న తీన్మార్ మల్లన్న పదవీ కాలం త్వరలోనే ముగియనుంది. 2027 మార్చిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కలు జరగనున్నాయి. కాగా, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రాము అధ్యక్షతన ఖమ్మంలో ఆదివారం జనసేన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా పరిషత్, మండల పరిష త్, ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలపై ఈ సమావేశంలో చర్చించారు. సమా 'వేశం అనంతరం మీడియాతో తాళ్లూరి రాము మాట్లాడుతూ.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జనసేన అభ్యర్థిగా గడల శ్రీనివాస్ పేరును పార్టీ ఖరారు చేసిందని, మరో పట్టభద్రుల స్థానానికి అభ్యర్థి పేరును వారం రోజుల్లో ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలో త్వరలో జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలతోపాటు ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటిం చారు. సెప్టెంబరు 13న జనసేన పార్టీ అధ్యర్యంలో జనసేన శంఖారావం నిర్వహించనున్నామని తెలిపారు. గడల శ్రీనివా సరావు మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించి నందుకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఇన్చారికి కృతజ్ఞతలు తెలిపారు. జనసేను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తున్నామని. లోక్సభ నియోజ కవర్గాల్లో సమావేశాలు నిర్వహించనున్నామని చెప్పారు.

# ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా భారత్

**పశ్చిమ బెంగాల్లో ఐదు ప్రాజెక్టులకు శంకుస్థాపన**
**గతంలో రాష్ట్రంలో పరిశ్రమల మూసివేతలు, లాకౌట్లు**
**కొత్త ప్రాజెక్టులతో పారిశ్రామిక పునరుద్ధరణ**
**రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ వెల్లడి**



**కోల్కతా:** ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్కు ఉందని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. ఆదివారమిక్కడ గార్డెన్ రీచ్ షిప్బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్, యంత్ర ఇండియా లిమి టెడు సంబంధించిన ఐదు విస్తరణ రాయి ప్రాజెక్టులకు వర్చువల్గా శంకుస్థా పన చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సుభేందు అధికారి కూడా పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్లో సుమారు రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు శంకుస్థాపన జరిగిందని రాజ్నాథ్ సింగ్ తెలిపారు. ప్రపంచ నౌకా నిర్మాణ పరిశ్రమలో ప్రస్తుతం ఒక రకమైన ఖాళీ ఏర్పడుతోంది. ఈ అవకాశాన్ని భారత్ అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో కొత్త పునరుజ్జీవనం తీసుకురావడానికి అడుగులు వేస్తుందని రాజ్నాథ్ సింగ్ చెప్పారు. గతంలో పశ్చిమ బెంగాల్లో పరిశ్రమల మూసివేతలు, లాకౌట్ల వార్తలు వచ్చేవి. ఇప్పుడు కొత్త ప్రాజెక్టుల ప్రారంభ వార్తలు వినిపిస్తున్నాయని ఆయన అన్నారు. అదే సమయంలో ఉపాధి అవకాశాలు పెరగడం ద్వారా పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక వ్యవస్థ ప నరుద్ధరణకు తోడ్పడతాయి. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అవకాశాలు పెరుగుతాయని ఆయన వివరించారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టులు దోహదం చేస్తాయని రాజానాథ్ సింగ్ చెప్పారు. దేశీయంగా యుద్ధ నౌకల తయారీ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఇవి ఉపయోగపడతాయని ఆయన అన్నారు.

# బంగ్లాలో హిందూ ఫ్యామిలీ మర్డర్

**ఇంటి డాబాపై డ్రగ్స్ తీసుకున్న నిందితులు**
**ప్రశ్నించిన ఇంటి యజమాని హత్య**
**తర్వాత ముగ్గురు కుటుంబ సభ్యుల హత్య**
**అనంతరం ఆరుగంటలు ఇంట్లోనే స్నానం, భోజనం అక్కడే**
**నిందితులను అరెస్టు చేసిన పోలీసులు**

**ఢాకా:** బంగ్లాదేశ్లోని రంగ్పూర్ నగరంలో ఒక హిందూ కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులను ఇద్దరు యువకులు హత్య చేశారు. వారు మాదకద్రవ్యాలు వాడుతూ ఉండగా పట్టుబడిన తర్వాత ఈ ఘటన జరిగింది. హత్యల తర్వాత ఆ ఇద్దరు ఆరు గంటలకు పైగా ఇంట్లోనే ఉండి, స్నానం చేసి, భోజనం చేసి, మళ్లీ మాదకద్రవ్యాలు సేవించారు. హత్యకు గురైన వారు రంగ్పూర్ జిల్లా పాఠశాలలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు గణపతి చక్రవర్తి, ఆయన భార్య ప్రీతిలతా చక్రవర్తి, కుమార్తె ఆగామి చక్రవర్తి ప్రార్థి. పన్నెండేళ్ల కుమారుడు ప్రియం చక్రవర్తి. పోలీసుల ప్రకారం గురువారం రాత్రి సిద్ధార్థ దాస్, ముగ్ధ దాస్ అనే ఇద్దరు యువకులు పక్కనున్న భవనం నుంచి ఈ కుటుంబం ఇంటి పైకప్పుపైకి ఎక్కి యాబా అనే మాదకద్రవ్యాన్ని సేవించారు. శబ్ద విని గణపతి చక్రవర్తిపైకి వెళ్లి వారిని అడ్డుకున్నారు. అప్పుడు వారు ఆయన మెడలోని తువ్వాలుతో గొంతు నొక్కి హత్య చేశారు. కేకలు విని భార్య ప్రీతిలతా మెట్లు ఎక్కుతూ ఉండగా ఆమెను కూడా గొంతు నొక్కి చంపారు. తర్వాత కుమార్తెను కూడా అదే విధంగా హత్య చేశారు. చివరగా నిద్రలో ఉన్న కుమారుడు ప్రియం వారిని గుర్తుపట్టే అవకాశం ఉందని భయపడి ఆ పిల్లవాడిని కూడా హత్యచేశారు. హత్యల తర్వాత ఆ ఇద్దరు ఇంట్లోనే ఉండిపోయారు. స్నానం చేశారు. రిఫ్రిజిరేటర్ నుంచి ఖర్జూరాలు, దోసకాయలు తీసి తిన్నారు. మళ్లీ యాబా సేవించారు. దోపిడీలా కనిపించేలా ఇంట్లో సామాన్లు చెదరగొట్టారు. శుక్రవారం జుమా నమాజు సమయంలో రోడ్లు ఖాళీగా ఉన్నప్పుడు అక్కడి నుంచి తప్పించుకున్నారు. శనివారం రాత్రి ఇల్లు తాళం వేసి ఉండడంతో పోలీసులు బలవంతంగా తలుపు పగలగొట్టి మృతదేహాలను కనుగొన్నారు. ఆదివారం పోలీసులు ఈ ఇద్దరినీ అరెస్టు చేశారు. వారు నేరాన్ని అంగీకరించారు.

# మహిళ శరీర భాగాలతో బిర్యానీ!

**హత్య అనంతరం చెన్నై నుంచి ఆగ్రాకు రైల్లో పార్సిల్**
**ఎట్టకేలకు 'ఎరుపు సూట్ కేసు' కేసును చేధించిన పోలీసులు**
**నిందిత జంట కోసం గాలింపు చర్యలు**

**చెన్నై:** ఈ నెల మొదట్లో చెన్నై నుంచి ఆగ్రాకు వెళ్లిన రైలులో ఓ సూటికేసులో మహిళ శరీర భాగాలను గుర్తించిన కేసును పోలీసులు ఛేదించారు. దర్యాప్తులో ఈ కేసుకు సంబంధించి భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇద్దరు అనుమానితులు చెన్నైలో వారు అద్దెకు తీసుకున్న ఇంట్లోనే మహిళను హత్య చేసి.. మృతదేహాన్ని ముక్కలుగా చేసి ఉంటారని ప్రాథమికంగా తేలింది. శుక్రవారం ఆ ఇంటి తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా.. కొన్ని శరీర భాగాలు బిర్యానీ వండేం దుకు ఉపయోగించే పెద్ద పాత్రలో ఉండడాన్ని చూసిన పోలీసులు అవాక్కయ్యారు. ఆ ఇల్లంతా రక్తపు మరకలు ఉండడాన్ని గుర్తించారు. ఆ వంట పాత్రను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరిన్ని ఆధారాల కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నారు. శరీర భాగాలను పోస్టు మార్గం నిమిత్తం పంపించారు. ఇది మరణానికి గల కారణం, జరిగిన తీరుకు సంబంధించి మరిన్ని ఆధారాలు రాలు అందిస్తుందని భావిస్తున్నారు. ఇదరు అనుమానితులు ఓ పురుషుడు, మరో మహిళ ఆ ఎరుపు రంగు సూటికేసును చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్లోకి తీసుకువెళుతూ, ఆ తర్వాత ఆగ్రాకు వెళ్లే తమిళనాడు ఎక్స్ప్రెస్లో దానికి వదిలేయ డాన్ని సీసీటీవీ ద్వారా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి దర్యాప్తులో వారిద్దరు అద్దెకు ఉంటున్న చెన్నై శివారులోని గుడువాంజేరి ప్రాంతంలోని ఇంటిని గుర్తిం చారు. ఈ నెల 6న చెన్నై నుంచి ఆగ్రా రైల్వేస్టేషన్కు వచ్చిన రైలు జనరల్ కంపార్ట్మెంట్లో ఓ అనుమానాస్పద ఎరుపు రంగు బ్యాగ్ను రైల్వే అధికారులు గుర్తించారు. సమాచారం అందుకున్న ఆగ్రా పోలీసులు బ్యాగ్ను తెర వగా.. అందులో కుళ్లిపోయిన స్థితిలో తల లేని మానవ శరీర భాగాలు కనిపించాయి. ఆ తర్వాత దీనిపై చేపట్టిన దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. చెన్నై రైల్వేస్టేషన్లో సూట్కేసును వదిలివెళ్లిన తర్వాత ఇద్దరు అనుమానితులు ఎక్కడకు వెళ్లారనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా రైల్వేస్టేషన్, సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. హత్యకు గురైన మహిళ ఒడిశాకు చెందిన హయ్యద్ నిషాగా, నిందిత జంటను అసోంకు చెందిన రాహుల్, ఒడి శాకు చెందిన భగవతిమాజీ పోలీసులు గుర్తించారు. అయితే మహిళ హత్యకు గల కారణాలు తెలియరాలేదు.

# పడిక్కల్ ఖాతాలో మరో సెంచరీ..

## రెండో టెస్టు తొలిరోజు భారత్ 300-5




శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (117) వరుసగా రెండో శతకంతో కదం తొక్కాడు. దీంతో సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ (రాజ) మైదానంలో ఆదివారం ప్రారంభమైన మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 5 వికెట్ల నష్టానికి 300 పరుగులు చేసింది. పడిక్కల్ సెంచరీతో భారత్ భారీ స్కోరుపై కన్నేసినప్పటికీ, రెండో కొత్త బంతితో శ్రీలంక బౌలర్లు విజృంభించి కళ్లెం వేశారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ 45, కేఎల్ రాహుల్ 18 పరుగులు చేశారు. అయితే, శుభ్‌మన్ గిల్ (50) అర్ధశతకంతో ఆదుకున్నాడు. ముఖ్యంగా పడిక్కల్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కట్ షాట్లతో లంక బౌలర్లపై ఆధిపత్యం చెలాయించాడు. ఆఖరి సెషన్‌లో రవీంద్ర జడేజా (43)తో కలిసి 74 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. సెంచరీ పూర్తి చేశాక పడిక్కల్ మరింత వేగంగా ఆడాడు. అయితే, ఆఖరి సెషన్‌లో భారత్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. లహిరు కుమార వేసిన పదునైన బౌన్సర్ ఎడమ చేతి మణికట్టుకు బలంగా తగలడంతో వికెట్ కీపర్ రిషబ్ పంత్ రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడాడు. అతని గాయం తీవ్రతపై స్పష్టత రావాల్సి ఉంది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జడేజా దూకుడుగా ఆడాడు. మరోవైపు, అద్భుతంగా ఆడుతున్న పడిక్కల్‌ను స్పిన్నర్ కేశర నువంత ఔట్ చేశాడు. రెండో కొత్త బంతిని అందుకున్న అసిత ఫెర్నాండో, అద్భుతమైన ఇన్‌స్వింగర్‌తో జడేజాను క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో శ్రీలంక శిబిరంలో ఆనందం వెల్లివిరిసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ధ్రువ్ జురెల్ (7), అరంగేట్ర ఆటగాడు సారాంశ్ జైన్ (4) క్రీజులో ఉన్నారు. లంక బౌలర్లలో అసిత ఫెర్నాండో 3 వికెట్లతో రాణించగా, లహిరు కుమార ఒక వికెట్ పడగొట్టాడు. మొత్తంగా తొలి రోజు ఆట ఇరు జట్లకు సమంగా ముగిసింది.

### సంక్షిప్త స్కోర్లు:

భారత్ తొలి ఇన్నింగ్స్: 85 ఓవర్లలో 300/5 (దేవదత్ పడిక్కల్ 117, శుభ్‌మన్ గిల్ 50; అసిత ఫెర్నాండో 3-46, లహిరు కుమార 1-38)

# బంగ్లాదేశ్ సరికొత్త చరిత్ర

## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తొలిసారిగా టాప్-6



బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు టెస్ట్ ఫార్మాట్‌లో సరికొత్త చరిత్రను లిఖించింది. ఐసీసీ ఆదివారం విడుదల చేసిన తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి ఆరో ర్యాంకును కైవసం చేసుకుంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్ జట్టు తొమ్మిదో స్థానాన్ని దాటి పైకి రావడం ఇదే ప్రప్రథమం కావడం విశేషం. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో చారిత్రక ప్రదర్శన కనబరచడమే ఈ ఘనతకు కారణమైంది. ఇటీవల ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను బంగ్లాదేశ్ 1-1తో సమం చేసింది. తొలి టెస్టులో అద్భుత విజయం సాధించి, రెండో టెస్టులో ఓటమిపాలైంది. ఈ ప్రదర్శనతో 78 రేటింగ్ పాయింట్లతో ఆరో స్థానానికి చేరుకుంది. ఈ క్రమంలో వెస్టిండీస్, పాకిస్థాన్, శ్రీలంక వంటి బలమైన జట్లను వెనక్కి నెట్టింది. ఈ ఘనతపై బంగ్లాదేశ్ టెస్ట్ కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో ఆనందం వ్యక్తం చేశాడు. "టెస్టుల్లో ఆరో ర్యాంకుకు చేరుకోవడం కచ్చితంగా శుభవార్తే. ఇది మాకు అతిపెద్ద విజయం" అని వ్యాఖ్యానించాడు. అయితే, రెండో టెస్టులో ఓటమి నేపథ్యంలో, మరింత మెరుగ్గా ఆడి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డాడు.

### తరచుగా పర్యటనలు జరగాలి: కెప్టెన్ శాంటో

ఈ సందర్భంగా శాంటో కీలక విజ్ఞప్తి చేశాడు. ఆస్ట్రేలియా వంటి దేశాల్లో తమ జట్టు తరచుగా పర్యటించాలని కోరాడు. "మేము 23 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియాలో టెస్ట్ సిరీస్ ఆడాం. ఇలాంటి కఠినమైన పరిస్థితుల్లో, నాణ్యమైన జట్టుతో పోటీపడటం అంత సులభం కాదు. ఇక్కడికి తరచుగా వస్తుంటే, మా ఆటగాళ్లకు పరిస్థితులపై అవగాహన పెరుగుతుంది, అనుభవం వస్తుంది" అని అన్నాడు. కేవలం టెస్టులే కాకుండా, వన్డేలు, టీ20ల కోసం కూడా ఆస్ట్రేలియాకు పర్యటించే అవకాశాలు పెంచాలని విజ్ఞప్తి చేశాడు.

### సిరీస్ సాగిందిలా..

డార్విన్‌లో జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ చారిత్రక విజయాన్ని అందుకుంది. ఆస్ట్రేలియా గడ్డపై ఇదే వారి తొలి టెస్ట్ గెలుపు. ఆ మ్యాచ్‌లో తొలుత ఆసీస్‌ను 198 పరుగులకే ఆలౌట్ చేయడంలో హసన్ మహమూద్ (6 వికెట్లు) కీలక పాత్ర పోషించాడు. అనంతరం తంజీద్ హసన్ సెంచరీతో రాణించడంతో బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 426 పరుగుల భారీ స్కోరు సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో 57 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. అయితే, రెండో టెస్టులో ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. పేసర్ మిచెల్ స్టార్క్ (మ్యాచ్‌లో 10 వికెట్లు) బంగ్లా పతనాన్ని శాసించాడు. అతని ధాటికి బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే, రెండో ఇన్నింగ్స్‌లో 95 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ పర్యటన బంగ్లాదేశ్‌కు ఒకవైపు చారిత్రక ర్యాంకును అందివ్వగా, మరోవైపు కఠిన పరిస్థితుల్లో నిలకడగా రాణించాలంటే మరిన్ని అవకాశాలు అవసరమని గుర్తు చేసింది.




# భారత్-శ్రీలంక టెస్టులో ఉద్రిక్తత..

## బౌలర్‌పైకి దూసుకెళ్లిన యశస్వి జైస్వాల్

కొలంబో వేదికగా భారత్, శ్రీలంక జట్ల మధ్య జరుగుతున్న సిరీస్‌లోని చివరి టెస్టు మ్యాచ్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్, లంక పేసర్ అసిత ఫెర్నాండో మధ్య మైదానంలో తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆదివారం మ్యాచ్ తొలి రోజు లంచ్ విరామానికి కొద్దిసేపటి ముందు ఈ ఘటన చోటుచేసుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ ఇన్నింగ్స్ 17వ ఓవర్ చివరి బంతికి, ఫెర్నాండో అద్భుతమైన డెలివరీతో జైస్వాల్‌ను బౌల్డ్ చేశాడు. అయితే, వికెట్ పడిన వెంటనే మైదానంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. శ్రీలంక ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, యశస్వి డగౌట్ వైపు వెళుతున్న క్రమంలో అసిత ఫెర్నాండో కొన్ని వ్యాఖ్యలు చేశాడు. దీంతో జైస్వాల్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి అతడిని నిలదీశాడు. ఆగ్రహానికి గురైన జైస్వాల్, బౌలర్ ఫెర్నాండో వైపు దూసుకెళ్లి వాగ్వాదానికి దిగాడు. ఇద్దరి మధ్య మాటల యుద్ధం ముదరడం, ఒకరికొకరు అత్యంత సమీపంలోకి రావడంతో మైదానంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ గొడవకు ముందు, ఫెర్నాండో బౌలింగ్‌లోనే జైస్వాల్ వరుసగా మూడు బంతుల్లో మూడు బౌండరీలు బాదాడు. ఆ తర్వాత బంతికే యశస్వి అవుట్ కావడంతో ఫెర్నాండో దూకుడుగా సంబరాలు చేసుకోవడం, లంక ఆటగాళ్ల వ్యాఖ్యలు జైస్వాల్ ప్రతిస్పందనకు కారణమయ్యాయి. ఈ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 53 బంతులు ఎదుర్కొని 9 ఫోర్ల సాయంతో 45 పరుగులు చేసి వెనుదిరిగాడు.

# రెండో రోజే బంగ్లా చిత్తు..

## రెండో టెస్టులో ఆసీస్ ఇన్నింగ్స్ విజయం




బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. కేవలం రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఇన్నింగ్స్, 51 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 1-1తో సమం చేసింది. స్వదేశంలో జరిగిన తొలి టెస్టులో ఎదురైన అనూహ్య ఓటమికి ఈ విజయంతో ఆసీస్ ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా పేస్ బౌలర్లు నిప్పులు చెరిగారు. ముఖ్యంగా మిచెల్ స్టార్క్ (10 వికెట్లు), ప్యాట్ కమిన్స్ (6 వికెట్లు) ధాటికి బంగ్లా బ్యాటర్లు నిలవలేకపోయారు. ఆసీస్ పేసర్ల ఉధృతికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే కుప్పకూలగా, రెండో ఇన్నింగ్స్‌లో 95 పరుగులకే ఆలౌట్ అయింది. అంతకుముందు, తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 210 పరుగులు చేసింది. రెండో రోజు 165/8 ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్ కొనసాగించిన ఆసీస్‌ను కామెరూన్ గ్రీన్ (67), నాథన్ లయన్ (32 నాటౌట్) ఆదుకున్నారు. వీరి కీలక భాగస్వామ్యం ఆసీస్‌కు విలువైన ఆధిక్యాన్ని అందించింది. బంగ్లాదేశ్ బౌలర్లలో షోరిఫుల్ ఇస్లాం ఒక్కడే 7 వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన కనబరిచాడు. పేస్‌కు అనుకూలించిన పిచ్‌పై ఆస్ట్రేలియా బౌలర్ల పూర్తి ఆధిపత్యం ప్రదర్శించడంతో, ఈ మ్యాచ్ రెండో రోజు రెండో సెషన్‌లోనే ముగిసింది.

## జట్టు మారతాడన్న ప్రచారానికి చెక్..

# గోవాకే ఫిక్స్ అయిన సచిన్ తనయుడు

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు, యువ పేసర్ అర్జున్ టెండూల్కర్ తన దేశవాళీ క్రికెట్ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించాడు. రాబోయే దేశవాళీ సీజన్‌లో కూడా అతను గోవా జట్టుకే ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇటీవల గోవా జట్టు ఒమన్‌లో పర్యటించగా, అర్జున్ ఆ టూర్‌కు దూరంగా ఉన్నాడు. దీంతో అతను గోవా జట్టును వీడి మరో జట్టుకు మారతాడంటూ ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తల్లో నిజం లేదని, అర్జున్ గోవాతోనే కొనసాగుతాడని అసోసియేషన్ వర్గాలు స్పష్టం చేసినట్లు స్పోర్ట్స్‌స్టార్ తన కథనంలో పేర్కొంది. 2022-23 సీజన్‌కు ముందు మెరుగైన అవకాశాల కోసం ముంబై నుంచి గోవాకు మారిన 26 ఏళ్ల అర్జున్, అప్పటి నుంచి జట్టులో కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఈ ఎడమచేతి వాటం పేసర్ గోవా తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు 50 వికెట్లు పడగొట్టాడు. కేవలం




బౌలింగ్‌లోనే కాకుండా బ్యాటింగ్‌లోనూ తన నైపుణ్యాలను గణనీయంగా మెరుగుపరుచుకున్నాడు. రంజీ ట్రోఫీలో రాజస్థాన్‌పై సెంచరీ సాధించి తన బ్యాటింగ్ సత్తాను చాటాడు. దీంతో అన్ని ఫార్మాట్లలోనూ గోవా జట్టుకు అతను ముఖ్యమైన ఆటగాడిగా మారాడు. ఇక ఐపీఎల్ 2026 సీజన్‌లో అర్జున్ లక్నో సూపర్ జెయింట్స్ (LSG) జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన సీజన్ చివరి మ్యాచ్‌లో అరంగేట్రం చేసి, 36 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. ఈ మ్యాచ్ అనంతరం సచిన్ టెండూల్కర్ తన కుమారుడి సహనాన్ని, కష్టపడే తత్వాన్ని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. అవకాశం కోసం ఓపికగా ఎదురుచూసి, దాన్ని సద్వినియోగం చేసుకున్నావంటూ కొనియాడాడు. అంతకుముందు అర్జున్ ముంబై ఇండియన్స్ జట్టులో కూడా సభ్యుడిగా ఉన్నాడు.

# రాయల్ బ్లాక్‌లో 'టాక్సిక్' బ్యూటీ

భారతీయ చిత్రసీమలో తనదైన గ్లామర్ - నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీ, ప్రస్తుతం తన తదుపరి భారీ చిత్రం -టాక్సిక్- ప్రమోషన్లలో బిజీగా పాల్గొంటోంది. హైదరాబాద్‌లో జరిగిన ప్రమోషనల్ ఈవెంట్ కోసం ఈ భామ మైండ్ బ్లాకింగ్ లుక్‌లో దర్శనమిచ్చి అందరి దృష్టినీ ఆకర్షించింది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా ప్రత్యేకంగా రూపొందించిన నల్లటి దుస్తుల్లో కియారా మెరిసిపోగా, సెలబ్రిటీ స్టైలిస్ట్ లక్ష్మి లెహర్ ఆమెను అత్యంత ఆకర్షణీయంగా స్టైల్ చేశారు. దీనికి తోడు రాజ్వాడా జ్యువెలరీ, అక్వాజురా హీల్స్, సరికొత్త హెయిర్ అండ్ మేకప్ శైలి ఆమె గ్లామరస్ లుక్‌ను తర్వాతి స్థాయికి తీసుకెళ్లాయి. కియారా ఈ ప్రమోషనల్ లుక్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయగానే ఫ్యాషన్ ప్రేమికులు- సినీ వర్గాల నుంచి భారీ స్పందన లభించింది. ప్రముఖ స్టైలిస్టులు అనైతా ష్రాఫ్ అదాజానియా, తాన్యా ఘావ్రిలతో పాటు వేలాది మంది నెటిజన్లు ఆమె అందాన్ని ప్రశంసిస్తూ కామెంట్ల వర్షం కురిపించారు. అభిమానులు క్వీన్- స్టన్నర్ అని అభివర్ణిస్తూ ఈ రాయల్ బ్లాక్ డ్రెస్‌లో కియారా లుక్ ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అయిందని హర్షం వ్యక్తం చేశారు.



# 'వారణాసి' కోసం మహేష్ ఎన్ని భాషలు?

'వారణాసి'ని రాజమౌళి పాన్ వరల్డ్ రేంజ్ లో ప్లాన్ చేస్తున్న విషయం తెలిసిందే. సినిమా ఎన్నో భాషల్లో రిలీజ్ అయ్యే అవకాశం ఉందనే టాక్ ఇప్పటికే ఉంది. కానీ మహేష్ అభిమానులకు మరో పాయింట్ ఇప్పుడు డౌట్ క్రియేట్ చేస్తోంది. సినిమాలో రుద్రగా మహేష్ కనిపించడం ఒక విషయం అయితే.. ఇతర భాషల్లో కూడా ఆయన వాయిస్ వినిపిస్తుందా? వినిపిస్తే ఎన్ని భాషల్లో స్వయంగా డబ్బింగ్ చెబుతారన్నదే ఇప్పుడు అసలైన విషయం. మహేష్‌కు తమిళంలో మాత్రం ఇప్పటికే అనుభవం ఉంది. 'స్పైడర్' తమిళ వెర్షన్‌కు ఆయనే డబ్బింగ్ చెప్పారు. ఆ సినిమా తెలుగు, తమిళంలో ఒకేసారి తెరకెక్కింది. తమిళ ప్రమోషన్స్ సమయంలో కూడా మహేష్ అక్కడి ప్రేక్షకులతో నేరుగా మాట్లాడారు. అంటే తమిళం విషయంలో ఆయనకు పెద్దగా కొత్తేమీ లేదు. కానీ హిందీ విషయంలో పరిస్థితి పూర్తిగా కొత్తది. మహేష్ ఇప్పటివరకు హిందీ సినిమా చేయలేదు. అందుకే 'వారణాసి' కోసం హిందీలో కూడా స్వయంగా డబ్బింగ్ చెబితే అది ఆయన కెరీర్‌లో ఫస్ట్ టైమ్ అవుతుంది. పైగా రాజమౌళి తన మెయిన్ హీరోలతో వీలైనన్ని భాషల్లో వాళ్లే డబ్బింగ్ చెప్పించడానికి ఇష్టపడతారు. 'ఆర్ఆర్ఆర్' సమయంలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌తో తెలుగు మాత్రమే కాకుండా హిందీ, తమిళం, కన్నడలో కూడా డబ్బింగ్ చెప్పించారు. అందుకే మహేష్‌తో కూడా అదే రూట్‌లో వెళ్తారా అన్నది చూడాలి. తమిళం వరకు ఆయన చేసేయగలడు. హిందీ కోసం మాత్రం ప్రాక్టీస్ అవసరం కావచ్చు. కన్నడ లేదా మలయాళంలో కూడా ప్రయత్నిస్తారా? లేక తెలుగు, తమిళం, హిందీ వరకు మహేష్ వాయిస్ ఉంచి మిగతా భాషలకు డబ్బింగ్ ఆర్టిస్టులను తీసుకుంటారా? ప్రస్తుతం దీనిపై టీమ్ నుంచి క్లారిటీ లేదు. మరోవైపు 'వారణాసి'ని దాదాపు 50 భాషల్లో హ్యూమన్ డబ్బింగ్‌తో తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రతి భాషలోనూ క్యారెక్టర్‌కు సరిపోయే గొంతు ఉండేలా చూసే పని చిన్నది కాదు. కానీ మెయిన్ కాస్ట్ విషయానికి వస్తే వీలైనన్ని చోట్ల ఒరిజినల్ వాయిస్ ఉంచాలని రాజమౌళి చూస్తే ఆశ్చర్యం లేదు. ఎందుకంటే ఆయన గత సినిమాల్లో కూడా నటుడి గొంతు వల్ల వచ్చే ఎమోషన్‌ను ఎక్కువగా పట్టించుకున్నారు.

## 'జాంబీ రెడ్డి 2'కి మరో దర్శకుడు..

# వర్మ టచ్ ఎంత?

'జాంబీ రెడ్డి' మొదటి భాగం పూర్తిగా ప్రశాంత్ వర్మ స్టైల్‌లో వచ్చింది. జాంబీస్ అనే కొత్త కాన్సెప్ట్‌ను రాయలసీమ బ్యాక్‌డ్రాప్, కామెడీతో కలిపి తెలుగు ప్రేక్షకులకు ఈజీగా కనెక్ట్ అయ్యేలా చేశారు. తేజ సజ్జకు కూడా అదే సినిమా మంచి బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడు రెండో భాగం వస్తోంది కానీ ఈసారి దర్శకత్వం మాత్రం ప్రశాంత్ వర్మ చేయడం లేదు. అక్కడినుంచే ఈ సీక్వెల్ మీద కొత్త లెక్క మొదలవుతోంది. 'జాంబీ రెడ్డి 2 నెక్స్ట్ లెవల్'కు సుపర్ణ్ ఎస్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అతను 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'రానా నాయుడు', 'హక్' వంటి ప్రాజెక్టులకు వర్క్ చేశాడు. అంటే మొదటి పార్ట్‌లో ఉన్న కామెడీ టోన్ అలాగే ఉంటుందా, లేక ఈసారి యాక్షన్, డార్క్ టచ్ పెరుగుతుందా అన్నది చూడాలి. ఫస్ట్ అనౌన్స్ మెంట్ వీడియో లో కారులో వెళ్ళడం జాంబిల్ చేజింగ్ చూస్తుంటే యాక్షన్ గట్టిగా ఉండవచ్చని అర్థమవుతుంది. మొదటి భాగం కంటే పెద్ద స్కేల్‌లో వెళ్లేలా హింట్ ఇచ్చారు. అయితే ప్రశాంత్ వర్మ పూర్తిగా బయటకు వెళ్లిపోలేదు. ఈ సీక్వెల్‌ను ఆయన క్రియేట్ చేశారు. స్క్రీన్‌ప్లేలో కూడా హుస్సేన్ దలాల్, సుపర్ణ్ వర్మతో కలిసి ప్రశాంత్ వర్మ పేరు ఉంది. అంటే కథ ప్రపంచం, ఫ్రాంచైజీ ఫీల్ దగ్గర ఆయన టచ్ ఉండే అవకాశం ఉంది. దర్శకుడు మాత్రం మారడంతో తెరపై ఆ టోన్ ఎంత వరకు అలాగే ఉంటుంది అనేదే అసలు పాయింట్. మరోవైపు తేజ సజ్జ మార్కెట్ కూడా ఇప్పుడు చాలా మారిపోయింది. 'హనుమాన్', 'మిరాయ్' తర్వాత సినిమా అంటే చిన్న స్థాయిలో ప్లాన్ చేసే పరిస్థితి లేదు. అందుకే ఈసారి ఉపేంద్రను కీలక పాత్రలో తీసుకున్నారు. షనాయ కపూర్‌ను కూడా పరిచయం చేస్తున్నారు. సినిమా ఏడు భాషల్లో విడుదల కానుంది. గౌర హరి సంగీతం అందిస్తున్నారు.







# 13 ఏళ్ల కెరీర్ పై రాశీ ఖన్నా ఏమన్నారంటే...!

ప్రముఖ నటి రాశీ ఖన్నా భారత చిత్ర పరిశ్రమలో తన 13 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. 2013లో 'మద్రాస్ కేఫ్' చిత్రంతో నటిగా అరంగేట్రం చేసిన ఆమె, అప్పటి నుంచి సమయం చాలా వేగంగా గడిచిపోయిందని అన్నారు. పనిని ఎల్లప్పుడూ ఒక అదృష్టంగా భావించడం వల్లే తనకు అలా అనిపించిందని పేర్కొన్నారు. ఇటీవల '120 బహదూర్' చిత్రంలో ప్రత్యేక పాత్రలో కనిపించిన రాశీ, తన కెరీర్‌ను గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం గురించి రాశీ ఖన్నా మాట్లాడుతూ, "పదమూడేళ్లు సుదీర్ఘ సమయం. కానీ, పనిని ఎప్పుడూ ఒక అదృష్టంగానే భావించాను కాబట్టి సమయం తెలియలేదు. 'మద్రాస్ కేఫ్' రోజుల్ని గుర్తుచేసుకుంటే, నా ప్రయాణం ఎందుకు మొదలైందో తెలుస్తుంది. నేను చెప్పాలనుకున్న కథలకు ఆ సినిమా అవకాశం ఇచ్చింది. ఈ ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు" అని తెలిపారు. 'మద్రాస్ కేఫ్' తర్వాత ఆమె కెరీర్ వేగం పుంజుకుంది. తొలి సినిమా నుంచే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాశీ ఖన్నా, హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో విజయవంతంగా రాణిస్తున్నారు. విభిన్న భాషల్లో నటించడం కేవలం యాదృచ్ఛికం కాదని, స్పష్టమైన ప్రణాళికతోనే బహుభాషా నటిగా పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు పొందారని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాశీ ఖన్నా పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫర్జీ' వెబ్ సిరీస్ రెండవ సీజన్‌లో ఆమె నటిస్తున్నారు. షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో ఆమె ఆర్‌బీఐ అధికారిణి మేఘా వ్యాస్ పాత్రను మరోసారి పోషించనున్నారు. దీనితో పాటు, సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా రాబోతున్న తమిళ యాక్షన్ థ్రిల్లర్ 'ధర్మన్'లోనూ, బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ హీరోగా అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న కామెడీ డ్రామాలోనూ ఆమె హీరోయిన్‌గా కనిపించనున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏలకు అవగాహన



బెజ్జంకి టౌన్, ఆగస్టు 23 (జనతా న్యూస్): బెజ్జంకి మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం ఎస్ఐఆర్ ప్రక్రియపై బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు, సూపర్వైజర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాల్లో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని, అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకుంటే వెంటనే నమోదు చేయించాలని సూచించారు. ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా పార్టీ శ్రేణులు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ప్రక్రియపై బీఎల్ఏలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి కొండల్‌రెడ్డి, ఈఆర్ఓ బండారి రమేష్, బెజ్జంకి పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్, ఇల్లంతకుంట చైర్మన్ రమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బెజ్జంకి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, గన్నేరువరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, బెజ్జంకి గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తి రమేష్, డైరెక్టర్లు నర్సింగం, రామచంద్రం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రసమయి బాలకిషన్ మృతుల కుటుంబాలకు పరామర్శ

బెజ్జంకి టౌన్, ఆగస్టు 23 (జనతా న్యూస్): మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం బెజ్జంకి మండలంలోని పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు. బేగంపేట గ్రామానికి చెందిన పత్తి మహేందర్‌రెడ్డి తల్లి రమాదేవి ఇటీవల మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని పరామర్శించిన రసమయి బాలకిషన్, మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన పురుమ పుల్లారెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కూడా రసమయి బాలకిషన్ పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, లింగాల లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్, పెద్దన్న, ఎల శేఖర్‌బాబు, ఉపసర్పంచ్ ధూమాల మహేష్, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నరేష్‌పటేల్, కొరివి తిరుపతి, వార్డు సభ్యులు శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్‌లో ఉచిత ఆర్థో వైద్య శిబిరం...




హుస్నాబాద్,జనత న్యూస్:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో శ్రీకర హాస్పిటల్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆర్థో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ.. తాను పుట్టిన ప్రాంతం హుస్నాబాద్ అని, ఇక్కడి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్‌లోనూ హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెద్ది సాయికిరణ్, డాక్టర్ శివకృష్ణ, వంశీ, రఘుపతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సొల్లేటి శంకరయ్య, కార్యదర్శి గౌరిశెట్టి రాజు, కోశాధికారి బబ్బుల రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షులు కంభంపాటి సందీప్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు బెజగం బాలకృష్ణయ్య, గీతా మందిరం అధ్యక్షులు నిర్మల లక్ష్మీనారాయణ, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కాపర్తి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



బెజ్జంకి , ఆగస్టు 23 (జనతా న్యూస్): దాచారం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బైరమానస రాజేందర్ ఆధ్వర్యంలో అర్హులైన కుటుంబాలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, సులభంగా అందే అవకాశం ఉంటుందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబం ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్డుల పంపిణీ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ చర్య పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి బాలనర్సు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, పంచాయతీ సిబ్బంది, అధికారులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎడమామె అంటే ఏంటో తెలుసా.. ఆరోగ్యానికి ఇది ఎంతలా ఉపయోగపడుతుందంటే..



ఎడమామె సాధారణ స్నాక్‌లకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. ఇందులో ప్రోటీన్, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉండటంతోపాటు, ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. అందుకే వారానికి కొన్ని సార్లు ఎడమామెను ఆహారంలో భాగంగా చేర్చుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఎడమామెలో అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్ ఉంటుంది. శరీరానికి అవసరమైన తొమ్మిది ఎసెన్షియల్ అమైనో ఆమ్లాలు ఇందులో లభిస్తాయి. ముఖ్యంగా శాకాహారం తీసుకునే వారికి మొక్కల ఆధారిత ప్రోటీన్‌కు ఇది మంచి వనరుగా ఉపయోగపడుతుంది. రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్ అందుకోవడానికి ఎడమామెను స్నాక్‌గా లేదా భోజనంలో భాగంగా తీసుకోవచ్చు.

## ఫైబర్ అధికం..

ఎడమామెలో ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఒక కప్పు ఎడమామెలో సుమారు 8–9 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, పేగుల్లోని మంచి బ్యాక్టీరియా సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడంలో కూడా ఫైబర్ ఉపయోగపడుతుంది. ఎడమామెకు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా పీసీవోఎస్ (గ్రాజూూ) లేదా మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన ఆహారాలను చేర్చుకోవడం ద్వారా రక్తంలో చక్కెర నియంత్రణకు తోడ్పడుతుంది.

## ఆకలి నియంత్రణకు..

ఎడమామె కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కొనసాగించడంలో కూడా సహాయపడుతుంది. దీంతో తరచూ ఆకలి వేయడం లేదా అనారోగ్యకరమైన స్నాక్స్ తినాలనే కోరికను తగ్గించుకోవచ్చు. బరువు నియంత్రించుకోవాలనుకునేవారు చిప్స్, ఇతర జంక్ ఫుడ్స్‌కు బదులుగా ఎడమామెను ఆరోగ్యకరమైన స్నాక్‌గా ఎంచుకోవచ్చు. వ్యాయామం చేసే వారికి కూడా ఎడమామె మంచి స్నాక్‌గా ఉపయోగపడుతుంది. ప్రోటీన్, ఫైబర్ అందించే కారణంగా వర్కౌట్ తర్వాత లేదా రెండు భోజనాల మధ్యలో తీసుకోవచ్చు. వారానికి రెండు నుంచి మూడు సార్లు ఎడమామెను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన, పోషక విలువలు కలిగిన స్నాక్‌ను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# రోజూ ఎవరైనా సరే ఆహారంలో ఎంత ఫైబర్ తీసుకోవాలి.. ఇది ఎక్కువైతే ఏం జరుగుతుంది..?

ఆరోగ్యకరమైన ఆహారంలో ఫైబర్‌ది కీలక పాత్ర. అయితే రోజువారీ ఆహారంలో చాలామంది శరీరానికి అవసరమైనంత ఫైబర్‌ను తీసుకోవడం లేదు. సాధారణంగా పెద్దలు రోజుకు సుమారు 25 నుంచి 38 గ్రాముల ఫైబర్ తీసుకోవాల్సి ఉండగా, చాలామంది సగటున 15 గ్రాముల వరకు మాత్రమే తీసుకుంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. అయితే ఫైబర్‌ను ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోవడం కూడా ఆరోగ్యానికి ఇబ్బందులు కలిగిస్తుంది. ఫైబర్ తీసుకోవడం పెంచే సమయంలో ముందుగా గుర్తుంచుకోవాల్సిన విషయం.. జీర్ణవ్యవస్థలో అసౌకర్యం లేదా లక్షణాలు మరింత తీవ్రమవుతున్నా అదే విధంగా ఫైబర్ తీసుకోవడం కొనసాగించకూడదు. లక్షణాలు పెరుగుతున్నాయంటే శరీరానికి ఆ విధానం సరిపోవడం లేదని అర్థం. అలాంటి సమయంలో ఆహారంలో మార్పులు చేయడం అవసరం.

## ఎంత ఫైబర్ కావాలి..

అలాగే ఫైబర్‌లోని రకాలను కూడా తెలుసుకోవాలి. కరిగే ఫైబర్‌ను ఓట్స్, సెలీయం వంటి ఆహారాల్లో పొందవచ్చు. ఇది నీటిలో కరిగి జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. విరేచనాలు, కొలెస్ట్రాల్ నియంత్రణకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. మరోవైపు గోధుమ తవుడు, కూరగాయల తొక్కలు వంటి వాటిలో లభించే కరగని ఫైబర్ మలానికి పరిమాణాన్ని పెంచుతుంది. ఇది మలబద్ధకం ఉన్నవారికి ఉపయోగపడుతుంది. కాబట్టి తమ సమస్యకు సరిపోని ఫైబర్ రకాన్ని ఎక్కువగా తీసుకుంటే ప్రయోజనం కంటే అసౌకర్యమే కలుగుతుంది. రోజంతా తీసుకోవాల్సిన ఫైబర్ మొత్తాన్ని ఒకేసారి తినడం కూడా మంచిది కాదు. ఒకేసారి అధిక మొత్తంలో ఫైబర్ తీసుకుంటే జీర్ణవ్యవస్థపై భారం పడుతుంది. అందువల్ల రోజువారీ ఫైబర్‌ను చిన్న మొత్తాల్లో విభజించి, రోజంతా తీసుకోవడం మంచిది. తక్కువ ఫైబర్ తీసుకునే అలవాటు నుంచి ఒక్కసారిగా అధిక ఫైబర్ ఆహారానికి మారడం కూడా సమస్యలకు దారితీస్తుంది. పేగుల్లోని బ్యాక్టీరియా కొత్త ఆహారానికి అలవాటు పడేందుకు కొంత సమయం అవసరం. అందువల్ల ఫైబర్‌ను క్రమంగా పెంచాలి. కొన్ని రోజుల వ్యవధిలో సుమారు 5 గ్రాముల చొప్పున పెంచడం ద్వారా శరీరాన్ని నెమ్మదిగా అలవాటు చేయవచ్చు. ఉదాహరణకు రోజుకు 15 గ్రాముల నుంచి ఒక్కసారిగా 35 గ్రాములకు పెంచకుండా, దశలవారీగా పెంచడం మంచిది.

## నీళ్లను తాగడం ముఖ్యం..

ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకునేటప్పుడు తగినంత నీరు తాగడం కూడా చాలా ముఖ్యం. ఫైబర్ పేగుల్లో నీటిని గ్రహిస్తుంది. తగినంత ద్రవాలు తీసుకోకపోతే ఫైబర్ వల్ల ప్రయోజనం కలగకుండా ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ఫైబర్‌ను పెంచుకోవడానికి పండ్ల రసాలకు బదులుగా యాపిల్, పియర్ వంటి పండ్లను నేరుగా తినవచ్చు. తెల్ల బియ్యం, వైట్ బ్రెడ్, సాధారణ పాస్తాకు బదులుగా సంపూర్ణ ధాన్యాలతో తయారైన ఆహారాన్ని ఎంచుకోవచ్చు. చిరుతిండిగా జంక్‌ఫుడ్‌కు బదులుగా కూరగాయలను తీసుకోవడం, భోజనంలో పప్పులు, బీన్స్ వంటి వాటిని చేర్చడం ద్వారా ఫైబర్‌ను పెంచుకోవచ్చు. తృణధాన్యాలు, స్మూతీలు లేదా సలాడ్లలో చియా గింజలను కూడా చేర్చవచ్చు. అయితే ఫైబర్ పెంచే సమయంలో తగినంత నీరు తీసుకోవడం కూడా తప్పనిసరి నిపుణులు తెలియజేస్తున్నారు.



# శనిగరం గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు

## త్వరలో పిల్లివాగుపై రూ.17 కోట్లతో వంతెనకు ప్రతిపాదనలు



శనిగరం, ఆగస్టు 23 (జనతా న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గంలోని శనిగరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. "పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో పర్యటించిన మంత్రి రూ.20 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ వద్ద అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతున్నాయా, అభివృద్ధి పనుల పురోగతి ఎలా ఉందనే అంశాలను పరిశీలించారు. గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధుల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో 46 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, రెండో దశలో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. 719 మంది రైతులకు రైతుభరోసా కింద రూ.1.57 కోట్లు, 648 మంది రైతులకు రూ.4.54 కోట్ల రైతు రుణమాఫీ జరిగినట్లు వివరించారు. రైతుబీమా కింద 17 కుటుంబాలకు రూ.85 లక్షలు అందాయని, గ్రామంలో 829 పింఛన్లకు నెలకు రూ.18.91 లక్షలు పంపిణీ అవుతున్నాయని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 997 కుటుంబాలకు రూ.22.41 లక్షల ప్రయోజనం, మహాలక్ష్మి పథకం కింద 366 కుటుంబాలకు గ్యాస్ సబ్సిడీ అందుతున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా 443 రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో పాటు 327 యూనిట్లు అదనంగా చేర్చినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలోని సీసీ రోడ్లు, డ్రైనేజీ, సాగునీరు, విద్యుత్ తదితర సమస్యలను సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసరమైన ఐదు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

### రైతులకు ఆయిల్‌పామ్‌పై ప్రోత్సాహం

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలికంగా మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. కోహెడ మండలంలో ఇప్పటికే 1,320 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని, రైతులకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని చెప్పారు. ప్రతి ఇంటా ఇంకుడు గుంత నిర్మించుకుని వర్షపు నీటిని సంరక్షించుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంకులను వినియోగించాలని ప్రజలకు సూచించారు. శనిగరం గ్రామంలో 1,600 స్టీల్ బ్యాంక్ కిట్లను అందించినట్లు తెలిపారు.

### పిల్లివాగుపై రూ.17 కోట్లతో వంతెన

రాజీవ్ రహదారి వైపు వెళ్లే పిల్లివాగుపై వంతెన నిర్మాణానికి రూ.17 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని మంత్రి తెలిపారు. త్వరలోనే మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. శనిగరం గ్రామాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## సంక్షేమ బోర్డు ఏర్పాటు.. ఎలక్ట్రిక్ ఆటోలకు రూ.1.50 లక్షల సాయం

## సమ్మె విరమించి చర్చలకు రావాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, ఆగస్టు 23 (జనతా న్యూస్): ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందని చెప్పారు. ఆటో కార్మికులు సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వంతో చర్చలకు వచ్చి సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 2012 తర్వాత ఆటో చార్జీలను పెంచలేదని, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, నిర్వహణ వ్యయాలను పరిగణనలోకి తీసుకుని చార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డుకు అవసరమైన విధివిధానాలను రూపొందించి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆటో కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎలక్ట్రిక్ ఆటోలకు రూ.1.50 లక్షల సాయం కాలుష్య నియంత్రణతో పాటు ఆటో కార్మికులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చుకునే వారికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని మంత్రి తెలిపారు. ఎలక్ట్రిక్ ఆటోకు మారేందుకు ఒక్కో వాహనానికి రూ.1.50 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పాత ఆటోను స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలు చేసుకునే వారికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో దశలవారీగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో కార్మికుల ఆర్థిక పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకుని వారికి మరింత ప్రయోజనం కల్పించే విధానాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించిన విధంగానే ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలను కూడా చర్చల ద్వారా పరిష్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సమ్మె ద్వారా సమస్యలు పరిష్కారం కావని, ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉందన్నారు. హుస్నాబాద్ నుంచి ఆటో కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నానని, సమ్మెను విరమించి ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# అర్ధరాత్రి నగరంలో సీపీ ఆకస్మిక తనిఖీలు



కరీంనగర్, ఆగస్టు 23 (జనతా న్యూస్): నగరంలో శాంతిభద్రతల పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు. రాజీవ్ చౌక్, శనివారం మార్కెట్, తెలంగాణ చౌక్‌తో పాటు బైపాస్ రోడ్డులోని దాబా ప్రాంతాలను సందర్శించి రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ తీరును పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడిన సీపీ.. నైట్ పెట్రోలింగ్, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా కొనసాగుతున్న హోటళ్లు, దాబాలు, టీ, పాన్ దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనుమతించిన సమయం దాటిన తర్వాత వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న దుకాణాలకు నోటీసులు జారీ చేయాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతరం గస్తీ నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా చూడాలని సూచించారు. ప్రజలకు భద్రతా భావన కల్పించడంతో పాటు నగరంలో శాంతిభద్రతలను కాపాడేందుకు నైట్ పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేయాలని సీపీ అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని గౌష్ ఆలం స్పష్టం చేశారు.

# 2027 నాటికి గౌరవెల్లి పూర్తవుతుంది

## ప్రాజెక్టు పూర్తి నిర్మాణం మంత్రి పొన్నంతోనే సాధ్యం

## మాజీ జెడ్పిటిసి,డిసిసి ఉపాధ్యక్షులు. గీకురు రవీందర్



చిగురుమామిడి, జనత న్యూస్:హుస్నాబాద్ ప్రాంత ప్రజల దశాబ్దాల స్వప్నమైన గౌరవెల్లి రిజర్వాయర్ పనులు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హయాంలోనే వేగంగా పూర్తవుతాయని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, డిసిసి ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2007లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసి తీరుతామన్నారు. ప్రాజెక్టు పూర్తయితే హుస్నాబాద్ పరి పరిసరాల్లోని 7 మండలాల్లో దాదాపు 1.06 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇటీవలే ఈ ప్రాజెక్టుకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సుప్రీంకోర్టు నుంచి పూర్తిస్థాయి క్లియరెన్సులు రావడంతో నిర్మాగానికి ఎదురైన అడ్డంకులన్నీ తొలిగిపోయాయని పేర్కొన్నారు. కాలువల నిర్మాణ భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం కోసం ప్రభుత్వం రూ.259 కోట్లు విడుదల చేసిందని, ఇందులో కరీంనగర్ జిల్లాకు కేటాయించిన రూ.70 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే 80 శాతం భూసేకరణ పూర్తయిందని, మిగిలిన భూసేకరణను వేగవంతం చేసి త్వరలోనే కాలువల పనులకు టెండర్లు పిలుస్తామని మంత్రి ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసిన తర్వాతే ఓట్లు అడుగుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడం, ఈ ప్రాంత అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి, నిబద్ధతకు నిదర్శనమని గీకురు రవీందర్ కొనియాడారు.

# ఉపాధ్యాయ ఉద్యమానికి అండగా నిలవాలి

## హుస్నాబాద్‌లో డీటీఎఫ్ విద్యా సదస్సు, గడ్డం లక్ష్మారెడ్డి ఆత్మీయ సన్మానం




హుస్నాబాద్,జనత న్యూస్:ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా విద్యా సదస్సు నిర్వహించారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గడ్డం లక్ష్మారెడ్డి ఆత్మీయ అభినందన సభకు ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. ప్రతి తరగతికీ ఒక ఉపాధ్యాయుడిని నియమించి సర్కారు బడులను బలోపేతం చేయాలని లక్ష్మీనారాయణ కోరారు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచాలని, లేనిపక్షంలో అన్ని సంఘాలను ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యా వ్యవస్థలోని లోపాలకు ఉపాధ్యాయులను మాత్రమే బాధ్యులను చేయడం సరికాదని, మారుతున్న కాలానికి అనుగుణంగా సిలబస్‌లో సంస్కరణలు తీసుకురావాలని ప్రముఖ వక్త డాక్టర్ బి. రామకృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు గడ్డం లక్ష్మారెడ్డిని సంఘ నాయకులు, సహచరులు ఘనంగా సన్మానించి సన్మాన పత్రాన్ని అందజేశారు. "వృత్తి నిబద్ధత -- సామాజిక బాధ్యత" అనే డీటీఎఫ్ ఆదర్శాలకు కట్టుబడి విద్యా పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, 'అధ్యాపక జ్వాల' సంపాదకుడు గంగాధర్, పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి, నారాయణరెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎస్. ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి డి. కిష్టయ్యలతో పాటు వివిధ జిల్లాల ప్రతినిధులు, బాధ్యులు పాల్గొన్నారు.

# జిల్లా బీజేపీ కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా వేణుగోపాలరావు



హుస్నాబాద్,జనత న్యూస్:సిద్దిపేట జిల్లా బీజేపీ కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన జనగామ వేణుగోపాలరావును నియమించినట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజు తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా బీజేపీ కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్‌గా నియమించేందుకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కేంద్ర మాజీ సెన్సార్ బోర్డ్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట స్వరూప, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం, బీజేపీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి, జిల్లా బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడ నూనావత్ మోహన్ నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలందరి సమన్వయంతో పనిచేస్తూ బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని జనగామ వేణుగోపాలరావు తెలిపారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com